ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72124

Regd. No. H/SD-6: ఉదయం *

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ. కి	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	3.30
కంపెనీ డెంధర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		33.00
కంట్రాక్టు 130 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విమానం ద్వారా
ఒక నెలకు	5–40	6–00	6–60
మూడు నెలలకు	16–20	18–00	19–80
అర్ధ సంవత్సరానికి	32–40	36–00	39–60
సంవత్సరానికి	64–80	72–00	79–20

వివరాలకు:— సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి"
36, సరోజినీదేవిరోడ్, సికిందరాబాద్–3 (ఆం.ప్ర)

సంపుటి : 14 సంచిక 238 * సికిందరాబాద్ 5—6—1974 బుధవారం * 4 పేజీలు : 18 పైసలు

రైల్వే సిబ్బందికి అంగీకరించిన సౌకర్యాల అమలుకు చర్యలు

80 కోట్ల వ్యయంతో పదిలక్షల మందికి ప్రయోజనం చేకూరగలదని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ.)

రైల్వే సిబ్బందిసమ్మె విషయంలో ప్రభుత్వముఅనుసరించిన విధానాన్ని దేశచరిత్రలో ఒక మలుపుగా రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు అభివర్ణించారు.

సమ్మెకాలంలో రైళ్లనడపడానికి రైల్వే లతో సహకరించినందుకై ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్రాల ముఖ్య మంత్రులకు వ్రాసిన లేఖలో శ్రీ మిశ్రా పైవిధంగా తెల్పారు. రైల్వే సిబ్బంది సమ్మె ఒక పెద్ద నష్టాలుగా ఎదురైందనీ, ఆసవాలును ఎదుర్కొన్న పద్ధతి నిజానికి దేశ చరిత్రలో ఒక మలుపుగా నిలుస్తుందని ఆయన చెప్పారు.

సమ్మె ప్రారంభం కావడానికి ముందు రైల్వేసిబ్బంది నాయకులతో జరిపిన చర్చలలో ప్రభుత్వం అంగీకరించిన అంశాలను అమలు పరచడానికి చర్యలు ఇదివరకే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రులకు శ్రీ మిశ్రా తెలియచేశారు. వీటివల్ల పది లక్షల మంది రైల్వే ఉద్యోగులు ప్రయోజనం పొందుతారని, ప్రభుత్వానికి సాలీనా సుమారు 80 కోట్ల రూపాయల వ్యయం పెరుగుతుందని ఆయన చెప్పారు.

మియాభాయ్ సంఘం సిఫార్సు దృష్ట్యా రైల్వే ఉద్యోగులు అందరి విషయంలోను పనిగంటలు ఎనిమిదికి పరిమితం కావాలని ఉద్యోగులు కోరిన కోరికను ప్రభుత్వం ఆమోదించింది. అదనంగా పనిచేసినందుకుగాను సొమ్ము చెల్లించే సందర్భంలో రోజువారీ పనిగంటలు సగటున లెక్కగట్టాలని ఈసంఘం చేసిన మరో సిఫార్సుకూడా ప్రభుత్వం ఆమోదించింది. ఈ సిఫార్సును అమలుజరపడానికి రైల్వేలపై 19 కోట్ల రూపాయలవరకు వ్యయం అవుతుంది.

రైల్వే ప్రాజెక్టులలో కార్మికులు రోజుకూలి పద్ధతిపై పని చెయ్యడానికి స్వస్తి చెప్పించి వారికి ఇతర ఉద్యోగులలాగానే నెలసరి జీతాలు ఇచ్చే విషయంలోకూడా ప్రభుత్వం ఉదారంగా ఉంటుంది. అరు నెలలపాటు అవిచ్ఛిన్నంగా విధులు నిర్వహించినవారి విషయంలో ఉద్యోగాలు ఖాయంచేసి జీత భత్యాలు చెల్లిస్తారు. ఇందుకు సంబంధించి మియాభాయ్ సంఘం చేసిన సిఫార్సు అమలుపరచడానికి అదనంగా 16 కోట్లు వ్యయం అవుతుంది. ఒక క్రమ పద్ధతిలో ఎడతెగకుండా పని ఉండే రైల్వే కర్మాగారాలు, యార్డులు, స్టేషన్లు, గ్రేలు ఇంజన్లకు మరమ్మతులు జరిపే కేంద్రాలలో రోజుకూలి పద్ధతిపై పనిచేసే కార్మికులను ఇకముందు నుంచి వినియోగించరు. ఇందువల్ల చాలామంది కార్మికులకు ప్రయోజనం కలుగుతుంది. ఈ సిఫార్సు అమలు పరచేందుకు ప్రభుత్వానికి ఐదు కోట్లు ఖర్చు అవుతుంది. వివిధ ఉద్యోగాలలో పని పదింపు వేతన నిర్ధాయక సంఘం చేసిన సిఫార్సులకు అనుగుణంగాజరుగుతుంది. ఇందుమూలంగా రైల్వే ఉద్యోగులందరికీ కూడా 15 కోట్ల విలువ మేరకు లాభం కలుగుతుంది. ఇందుకు సంబంధించిన పథకంరూపొందిస్తున్నారు.

వివిధవర్గాల ఉద్యోగుల జీతభత్యాలలో కన్పించిన వ్యత్యాసాలను తగ్గించడానికి సంబంధించిన సిఫార్సుకూడా అమలు పరుస్తారు. ఇందుకు పన్నెండున్నరకోట్లు ఖర్చవుతుంది. వివిధవర్గాల ఉద్యోగుల వర్గీకరణ, కొన్ని ఉద్యోగాలస్థాయి పెంపు దలకు సంబంధించిన సిఫార్సుకూడా ప్రభుత్వం అంగీకరించింది. ఇందుకు రైల్వేలకు మరోపన్నెండున్నరకోట్లు అదనంగా ఖర్చు అవుతుంది. ఇంతేకాక రైల్వే ఉద్యోగులు సహకార సంఘాలు ఏర్పాటు చేసుకోడానికికూడా తగిన సహాయం అందచేయడం జరుగుతుంది.

బీహార్‌లో నేడు భారీ యెత్తున ప్రదర్శనలు

జయప్రకాశ్ సలహాపై బహిష్కరణ ఉత్తర్వును స్థాపించడానికి రాజ్‌నారాయణ్ సమ్మతి

పాట్నా, జూన్ 4 [పిటిఐ]

ఎస్.ఎస్.పి. నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు రాజ్‌నారాయణ్‌కు అసన్‌సోల్ నుండి ఇక్కడికి రాగానే బహిష్కరణ ఉత్తర్వును అందచేయగా సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ సలహాపై ఆ ఉత్తర్వును అనుసరించి వెళ్లిపోవడానికి అంగీకరించారు.

ఇద్దరు పోలీసులు రాజ్‌నారాయణ్‌ను ప్రభుత్వం ఏర్పాటుచేసినకారులోఎక్కించి ఈ సాయంత్రం వారణాసి వైపు తీసుకొని వెళ్ళారు.

తొలుత రాజ్‌నారాయణ్ బహిష్కరణ ఉత్తర్వును స్థాపించడానికి నిరాకరించారు. అది ఆ ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యతిరేకము దురుద్దేశ పూర్వకమైనదని అందించారు. ఆయన ఆ ఉత్తర్వుపై అర్థరహితమైనదని యుక్తాయుక్త విచక్షణ లేకుండా జారీచేసినదని చెల్లనేర్పడిన వ్రాసినట్టు తెలుస్తున్నది.

సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్, రాజ్‌నారాయణ్‌పై బహిష్కరణ ఉత్తర్వు సరికాదని సమంజసమైనది కాదని ఆయన సలహాపై పాట్నా విడచివెళ్లుతున్నారని ఆవలిసుంది విద్యార్థుల ఉద్యమానికి ఆయన మద్దతు ఇవ్వాలని తాను కాంక్షిస్తున్నామని అన్నారు. బీహార్ విధానసభను రద్దు చేయాలని రేపు రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు జరుగనున్నాయి. విధానసభవద్ద ఉద్యమాన్ని ఎన్. ఎస్. పి. నాయకులు పరుస్తున్నది.

సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నాయకత్వంలో రేపు జరుగనున్న ప్రదర్శనలు, తీయనున్న ఊరేగింపును పురస్కరించుకొని పాట్నా ప్రధాన వీధులలో సరిహద్దు రక్షణదళం, సెంట్రల్ రిజర్వు పోలీస్, బీహార్ సైనిక పోలీస్ జవాన్లు కవాతు చేశారు.

బీహార్ విధానసభ రద్దునకై రేపు జరుగనున్న ప్రదర్శనల గురించి ముఖ్యమంత్రి అబ్దుల్‌గఫూర్ అభిప్రాయాన్ని అడుగగా ఈ ప్రదర్శనలపట్ల తాము ఆందోళన చెందబోవడంలేదని జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్యం గురించే తమకు బాధగా ఉన్నదని అన్నారు. ఆయన ప్రస్తుతఆరోగ్యాన్ని దృష్టిలోకి తీసుకొని ఈ చేసని ఎండలో ఊరేగింపునకు నాయకత్వం వహించడం సరికాదని తాను భావిస్తున్నామన్నారు.

రేపటి ఊరేగింపులో పాల్గొనడానికి 50 వేల మంది విద్యార్థులు నేటి సాయంత్రం వరకు పాట్నాకు చేరుకున్నట్టు రాష్ట్ర కార్యనిర్వాహక సమితి ప్రకటించింది. ఈఊరేగింపు గాంధీ మైదానంనుండి రేపు మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరుతుంది. తొలుత ఈఊరేగింపును ఉదయం ఏడుగంటలకు తీయదలచారు.

బస్సులు రైళ్ళ రద్దు కారణంగా ఈ ఊరేగింపులో పాల్గొనదలచిన వేలాదిమంది వివిధప్రాంతాలలో ఆగిపోయారని సహర్సా బీతిహాజ్ నుండి విద్యార్థులను తీసుకొని వస్తున్న బస్సులను పోలీసులు స్వాధీనపరచుకున్నారని సమితి వర్గాలు తెలిపాయి.

పోలీస్ ఐ. జి. ఎ. కె. ఘోష్, పాట్నా డివిజన్ కమిషనర్ ప్రీతమ్‌సింగ్ కోహిల్, జిల్లా మేజిస్ట్రేటు వి. ఎన్. దూబే జయప్రకాశ్ నారాయణ్‌ను కలుసుకొని రేపటి ఊరేగింపు ఏ యే వీధులంగుండా వెళ్లేది తెలుసుకున్నారు.

రాష్ట్రం నుండి అమెరికాకు సరుకుల ఎగుమతి

కంట్రాక్టులపై సంతకాలు జరిగినట్టు కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకటన

హైదరాబాద్ జూన్ 4 (ఎ. ఎన్. ఎన్)

రాష్ట్రంలో ఉత్పత్తిచేసే చేతిపని వస్తువులను, చేనేత వస్త్రాలను విదేశీ మార్కెట్లకు ఎగుమతి చెయ్యడానికి కల అవకాశాలను అన్వేషిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఎన్. ఆర్. రావు నేడు చెప్పారు.

వర్తమాన సంవత్సరంలో ఎగుమతి చెయ్యడానికై కొన్ని కంట్రాక్టులు కుదుర్చుకున్నట్టు ఆయన తెలిపారు.

నాలుగులక్షల రూపాయలు విలువచేసే వస్తువుల ఎగుమతి కోసం కంట్రాక్టులపై సంతకాలు జరిగాయి. వాటిలో ఎక్కువ భాగం వస్తువులను అమెరికాకు ఎగుమతి చెయ్యాలి. రెండు యూరప్ దేశాలతోకూడా చర్చలు జరుగుతున్నాయని శ్రీ రావు చెప్పారు.

రాష్ట్రంలోని వివిధ సంస్థలకు సరఫరా చేసేనిమిత్తం కార్పొరేషన్ గత ఏప్రిలులో ప్రత్తి కార్పొరేషన్ నుండి కోటి 10లక్షల రూపాయల విలువచేసే ప్రత్తిని కొనుగోలు చేసిందని ఆయన చెప్పారు.

కేంద్రప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌కు రాష్ట్రంలో కొన్ని రకాల సరుకులకు పంపిణీదారులుగా ఏజన్సీకోసం కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నది.

వ్యవసాయోత్పత్తుల వాణిజ్యం చేపట్టడానికి కూడా కార్పొరేషన్ ప్రయత్నిస్తున్నదని ఆయన చెప్పారు.

గ్లూకోజ్‌లో కాలుష్యం ఉన్నట్టు నిర్ధారణ

లక్నో, జూన్ 4 (పి.టి.ఐ)

కాన్పూరు ఆస్పత్రిలో పలువురి మరణానికి కారణమైన గ్లూకోజ్‌లో ఫెనాల్ కలిపివున్నట్టు రసాయన పరీక్షలో వెల్లడైనదని దాని పరిమాణమెంత అనేది నిర్ధారణ చేస్తున్నారు.

గుర్రం మీద నుండి పడగా ప్రధానికి స్వల్ప గాయం

సిమ్లా, జూన్, 4 (పి. టి. ఐ)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ విశ్రాంతి తీసుకుంటున్న "రిజ్‌జేట్" భవనం సమీపంలోని అడవిలో నేటి ఉదయం గుర్రం స్వారీ చేస్తూ పడినప్పుడు చేతివేలు విరిగినది.

గాయం స్వల్పమైనదని డాక్టర్లుచెప్పారు. చేతికి కట్టు కట్టారు.

శ్రీమతి గాంధీ కుటుంబ సభ్యులని శాంతికి ఆవరోధం కలిగించలేదు, చేతికి కట్టు కట్టిన తరువాత ఆమె వారితో తిరిగి ఉల్లాసంగా గడిపారు.

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, జూన్ 4 (ఏ.ఎన్.ఎస్.)

నేడు రాష్ట్రంలోని వివిధ కేంద్రాలలో ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు 78వేలకుపైగా విద్యార్థులు హాజరయినట్టు పరీక్షలు ప్రశాంతంగా ఎట్టిఅవాంఛనీయ సంఘటన జరుగకుండా సాగినట్టు తొలి వార్తలనుబట్టి తెలిసినది.

లోగడ ఈ పరీక్షలను బహిష్కరిస్తామన్న జూనియర్ కాలేజిలెక్చరర్ల తమ నిర్ణయాన్ని మార్చుకొనివచ్చి పనిలోచేరారు

పరీక్షా కేంద్రాలను తనిఖీచేయడానికై ఎన్.ఎస్.సి పరీక్షల సమయంలో ఏర్పాటు చేసినట్లే సంచార బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

పైలట్ శిక్షణలో జైరె రిపబ్లిక్‌కు ఇండియా తోడ్పాటు

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ)

జైరె రిపబ్లిక్ పౌరవిమానయాన సంస్థకు పైలట్లు, ఇతర సిబ్బంది శిక్షణలో భారతదేశం సహకరిస్తుంది.

జైరె రిపబ్లిక్ రవాణా, కమ్యూనికేషన్లశాఖమంత్రి ఎకెటబిమొయిబ మంత్రితో నేడు ఇక్కడ తనను కలుసుకునప్పుడు, కేంద్ర పౌర విమానయాన వినోదయాత్రా సౌకర్యాల శాఖ సహాయ మంత్రి శ్రీమతి సరోజినిమహిషి పైవిధంగా ఆయనకు హామీ ఇచ్చారు.

జైరె పౌర విమానయాన సంస్థ సర్వీసుల విస్తరణతో సమానంగా వైమానిక సిబ్బంది శిక్షణ తుదుకూ సాగడంలేదనీ అందువల్ల ఈ విషయంలో మిత్రదేశాల సహాయ, సహకారం కోరుతున్నామని ఆయన చెప్పారు.

దక్షిణ వియత్నాం ఎన్. ఎల్. ఎఫ్ ప్రతినిధులు ఢిల్లీరాక

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ)

దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సోద్యమ-సంఘటన ప్రతినిధివర్గం నేడు విదేశాంగ మంత్రి స్వరణ్‌సింగ్‌ను కలిసింది.

కట్మండూలో జరిగిన ఆఫ్రికా-ఆసియా దేశాల శాంతి సంప్రీతి మహాసభలో పాల్గొన్న ప్రతినిధివర్గం స్వదేశానికి వెడుతూ దారిలో నిన్న ఇక్కడికి వచ్చింది.

ఈ ప్రతినిధివర్గం నాయకుడు ట్రాన్ హోయినామ్ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తమ ప్రభుత్వాన్ని గుర్తించాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.

ఈ సందర్భంగా తాము భారత నాయకులను కలసి మాట్లాడదమన్నామని ఆయన చెప్పారు.

హరియానా జైళ్ళ డి. ఐ. జి. దారుణ హత్య

చండీగఢ్, జూన్ 4 (పి.టి.ఐ)

హరియానా జైళ్ళ డిప్యూటి ఇనస్పెక్టర్ జనరల్ మేజర్ ఐ. ఎస్. కదన్ తలలేని మొండెం ఆయన చండీగఢ్ నివాస గృహంలోని పడక గదిలో నేటి ఉదయం కనిపించినది. చేయికూడా నరికివేసిన మొండెమును గోనెసంచిలోవేసి, హోల్డాలులో చుట్టి కవర్‌బోర్డులో దాచిపెట్టారు.

గత రెండురోజులుగా కార్నల్‌నుండి ఎన్నిట్రంక్ కాల్స్ చేసినా సమాధానం లేకపోవడంతో ఆయన భార్య, సోదరుడు నేటి ఉదయం చండీగఢ్ వచ్చి చూడగా ఆయన మృతదేహం కనిపించినదని పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ చెప్పారు.

గది బయట తాళంవేసి ఉన్నదని, నేటి ఉదయంవరకు ఇంట్లోనే ఉన్న పనివాడు పరారీ అయినాడనికూడా పోలీసులు చెప్పారు.

పోలీసు ఉన్నతాధికారులు యీహత్యను గూర్చి దర్యాప్తు చేస్తున్నారు.

ద్రవ్యోల్బణ నివారణకు పెక్కు చర్యల పథకం

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ)

దేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నది. డబ్బు సరఫరాను కట్టుదిట్టం చేయడం, ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించడం, అదనపు వనరులను సమీకరించడం, పెట్టుబడులను తగ్గించడానికి ద్రవ్యసంబంధమైన ఇతరమైన చర్యలను తీసుకోవడం దీనిలో ముఖ్యాంశాలు.

ఆర్థికమంత్రి శ్రీ చవాన్, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శ్రీ యన్. జగన్నాథన్ ఈమధ్య పరస్పరవిధానంపనిచేస్తున్నట్లేరును సమీక్షించారు. ప్రాధాన్యంకల రంగాల అవసరాలు తీరుస్తూ ఇతర రంగాలపై ఆంక్షలను కొనసాగించాలన్నదే ఇప్పటికీ ప్రభుత్వ విధానం.

గడచిన నెలలో ప్లానింగ్ కమిషన్ సర్వసభ్య సమావేశం జరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలతో ఒకపథకాన్ని రూపొందించడానికి మంత్రివర్గ కార్యదర్శి నాయకత్వంలో వివిధ మంత్రిత్వశాఖలలోని ఆర్థిక నిపుణులు, ఉన్నతాధికారులు సభ్యులుగా ఒక కమిటిని ఏర్పాటు చేశారు.

ఇటీవలి కొన్ని వారాలలో ప్రభుత్వం అనేక వస్తువుల ధరలను పెంచినది. ఈ హెచ్చింపులన్నీకూడా అత్యవసర వస్తువుల సరఫరాను సులభం చేయడానికి, వాటి కంట్రోలు ధరకు, స్వేచ్ఛావిపణి ధరకు మధ్యఉన్న తేడాను తగ్గించడానికి ఉద్దేశించినవని అధికారులు సమర్థిస్తున్నారు. అయితే ఈధరల హెచ్చింపుయొక్క ప్రభావము ఇతర రంగాలపై పడుతున్నందుకు ఇక మీదట తప్పనిసరై తేనే ధరలు పెంచాలని అధికారవర్గాలవారు గుర్తించారు.

అక్రమంగాదాచిన ధాన్యాన్ని మార్కెట్‌లోకి వచ్చేటట్టుచేసే ప్రయత్నాలకు ఈ వర్గాలవారు చాలా ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఈప్రతిపాదనలన్నీ ఈ నెలాఖరులోగా తొలుత మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘంలోను తర్వాత పూర్తి మంత్రివర్గంలోను చర్చకు వస్తాయి.

సుప్రీంకోర్టు తీర్పు నేడు ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ.)

రానున్న రాష్ట్రపతి ఎన్నిక విషయంలో ఉత్పన్నమైన రాజ్యాంగ సంబంధమైన సందేహాలపై సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని రేపు ప్రకటిస్తుంది.

ఆగస్టు 24వ తేదీలోగా రాష్ట్రపతి పదవికి ఎన్నికలు పూర్తిచేయవలసి ఉన్న దృష్ట్యా గుజరాత్ అసెంబ్లీ లేకుండానే ఎన్నిక జరిపిస్తే అది చెల్లుతుందా అని రాజ్యాంగములోని 143(1) ఆర్టికల్ ప్రకారము రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను కోరారు.

సహాయ్ కాయానికి అంత్యక్రియలు

హజారీబాగ్, జూన్ 4 (పి.టి.ఐ)

హజారీబాగ్ సమీపంలో నిన్న కారు ప్రమాదంలో మరణించిన బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె.బి. సహాయ్ భౌతిక కాయానికి నేడిక్కడ అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

రాష్ట్ర సచివాలయ సిబ్బంది ఆందోళన విరమణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 4

న్యాయశాఖ కార్యదర్శి స్టెనోను పోలీసులు కొట్టారని ఆరోపిసూ నిన్న, ఇవాళ పని మానివేసిన సచివాలయ సిబ్బంది రేపటి నుండి పనిలో చేరడానికి నిర్ణయించారు.

పని బహిష్కరణ ఆందోళనను విరమించాలనే నిర్ణయాన్ని ఈరోజు సాయంకాలం జరిగిన సర్వసభ్య సమావేశంలో తీసుకున్నారు. ఆ సమావేశంలో ప్రభుత్వ పరిపాదనలను పరిశీలించి ఆమోదించారు.

ఉద్యోగిని హింసించిన పోలీసులను సస్పెండ్ చేస్తే కాని పనిలో చేరబోమన్న వైఖరిని సడలించుకున్నప్పటికీ తప్పుచేసిన పోలీసులను సస్పెండ్ చేయించడానికి ప్రయత్నం సాగించాలని నాయకులను ఆదేశించారు.

స్టెనోను హింసించారనే ఆరోపణపై మేజిస్ట్రేట్‌ద్వారా దర్యాప్తు జరిపించడానికి ప్రభుత్వం ఉత్తర్వు జారీచేసింది. హైదరాబాద్ తూర్పు మండల ఆర్. డి. ఓ ఈ విషయంపై దర్యాప్తు జరిపి రేపు నివేదిక సమర్పిస్తారు.

స్టెనో వెంకటేశ్వర్లును శనివారం సాయంత్రం కేంద్ర నేరపరిశోధనా విభాగంలో పోలీసు అధికారులు కొట్టారనిఆరోపణ. న్యాయశాఖలోపనిచేసే ఒక డిప్యూటీ సెక్రెటరీ, మరో అసిస్టెంట్ సెక్రెటరీ శాలాకు కాన్ఫిడెన్షియల్ వైఖ్యమాయమైనందున న్యాయశాఖ కార్యదర్శి శ్రీ యన్. వి. సుబ్బారావు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని దర్యాప్తు జరపడానికి పోలీసులు వెంకటేశ్వర్లును తీసుకుపోయారు.

చొక్కారావు, రాజమల్లు ప్రయత్న సాఫల్యం

రెండు రోజులుగా సాగిన పనిమానివేత ఆందోళనను విరమింపజేయడానికి నేడు రవాణా శాఖ మంత్రి శ్రీ కె. చొక్కారావు, వైద్య ఆరోగ్య శాఖల మంత్రి శ్రీ రాజమల్లు ఉద్యోగుల ప్రతినిధులను ప్రధాన కార్యదర్శి గదిలోకి పిలిపించి సంప్రదింపులు జరిపారు. ఈ సమావేశానికి శాసన సభ్యుడు శ్రీ వి. శ్రీరాములు ఉద్యోగుల నాయకులు శ్రీ ఐ. వి. రామకృష్ణారావు శ్రీ కె. రామకృష్ణారెడ్డి కూడా హాజరైనారు.

పోయిన వైలు గురించి రెవెన్యూబోర్డు సభ్యుడు దర్యాప్తు జరుపుతారు. ఉద్యోగిని హింసించారనే ఆరోపణపై మేజిస్ట్రేటు దర్యాప్తు జరుపుతారు. న్యాయశాఖ కార్యదర్శి సెంపుమీద వెడతారు. ఇవి ప్రభుత్వం తరపున చేసిన ప్రతిపాదనలు.

ఉద్యోగులు తర్వాత వీటినే ఆమోదించారు.

(మిగతా 2వ పేజీలో)

శ్రీ గిరితో భూటాన్ రాజు చర్చలు

తింపు, జూన్ 4 (పి.టి.ఐ)

భూటాన్ రాజు జిగ్మిసింగ్యే వాంగ్‌చుక్ నేడు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరిని ఆయన బసలో కలుసుకుని 90 నిమిషాలపాటు భారత – భూటాన్ సంబంధాలగురించి చర్చలు జరిపారు.

భారతదేశాన్ని సందర్శించ వలసినదిగా శ్రీ గిరి భూటాన్ రాజును ఆహ్వానించారు.

శ్రీ గిరి రేపు స్వదేశానికి తిరిగి వెడతారు.

భారత అణుపరీక్షపై చైనా పరోక్ష విమర్శ

టోక్యో, జూన్ 4 (పి.టి.ఐ.)

భారత అణుసాధన పరీక్షపై ప్రచారం లేకపోయినప్పటికి చైనా పశ్చిమ రాజ్యాల అడుగుజాడలలో భారతదేశాన్ని విమర్శించినది. ఒకవైపు తీవ్రమైన ఆర్థికక్లిష్టతలను ఎదుర్కొంటున్నా భారతదేశం సైనిక వ్యయాన్ని క్రమంగా పెంచుతున్నదనేది ఈ ప్రచారంలోని ప్రధానాంశం.

పెకింగ్‌నుండి వ్రాసినట్టు ప్రచురితమైన సిన్‌హువా వ్యాసంలో విదేశీపత్రికలవ్యాఖ్యలను అమెరికా వాణిజ్య శాఖ విమర్శలను ఉల్లేఖించడం జరిగింది.

నేరుగా ఈవ్యాసంలో భారతదేశంపై విమర్శలు లేకపోయినా ఈవ్యాసాన్ని ప్రచురించడంలోగల ఉద్దేశం, లక్షలాది భారతీయులు ఆకలిబాధతో అలమటిస్తున్నా అణుశక్తి రాజ్యంగా రూపొందాలనే కాంక్షతో భారతప్రభుత్వం సైనిక వ్యయాన్ని పెంచుతున్నదని చైనా ప్రజలకు తెలియచెప్పడమేనని.

కాంబోడియా విద్యా మంత్రి హత్య

నామ్‌పెన్, జూన్ 4 (రాయిటర్)

కాంబోడియా విద్యామంత్రి కియోసింగ్ కిమ్‌ను, ఆయన సలహాదారు ధాన్‌చియాను విద్యార్థులు అపహరించి తీసుకుపోయి "18 మార్చి హైస్కూలు" ఆవరణలో కాల్చివేసారు.

విద్రోహ చర్యలకు పాల్పడినారనే ఆరోపణపై ఐదుగురు విద్యార్థులను అరెస్టు చేసినందుకు ప్రతీకారంగా విద్యార్థులు మంత్రిని అధికారిని అపహరించారు. తర్వాత కొట్లాటలు చెలరేగి వీధులు యుద్ధక్షేత్రాలుగా మారినవి.

వాల్డేమ్ డెమాస్కస్‌రాక

డెమాస్కస్, జూన్ 4 (రాయిటర్)

గోలాన్ గుట్టల రంగంలో సిరియా–ఇజ్రేల్ మధ్య యుద్ధవిరమణ శేష పర్యవేక్షణ బాధ్యతను చేపట్టే సమితి పరిశీలకుల చౌకీలను తనిఖీ చేయడానికై ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డేమ్ నేడు ఇక్కడకు వచ్చారు.

పశ్చిమాసియా పర్యటిస్తున్న డాక్టర్ వాల్డేమ్ బెరూట్ నుండి ఇక్కడకు వచ్చిన వెంటనే సరిహద్దు ప్రాంతానికి బైల్దేరి వెళ్ళారు.

బీహార్ విధానసభ రద్దు కోరుతూ ఆందోళన

జయప్రకాశ్ నారాయణ్ ఆరోగ్యం గురించి ఆందోళన

పాట్నా, జూన్ 4 (పి.టి.ఐ)

బీహార్ విధానసభ రద్దుకోరుతూ ఈ నెల 8 వ తేదీ నుండి ప్రదర్శనలు జరుపుతామని ఎన్. ఎస్. పి. నాయకులు ప్రకటించారు. ఈ ప్రదర్శనలు ఎలా జరుగుతాయో ఆ విధంగా జరుపుతామని ఎన్. ఎస్. పి. నాయకులు ప్రకటించారు.

ఈ ప్రదర్శనలు ఎలా జరుగుతాయో ఆ విధంగా జరుపుతామని ఎన్. ఎస్. పి. నాయకులు ప్రకటించారు.

ఆకలి మరణాలపై దర్యాప్తునకు నిరాకరించినందుకు నిరసనగా ఒరిస్సా ప్రతిపక్షాల వాకౌట్

భువనేశ్వర్, జూన్ 4 (పి.టి.ఐ)

ఒరిస్సాలోని కటక్‌జిల్లాలో మే నెల 19వ తేదీనాడు నలుగురు వ్యక్తులు అన్నం లేక మరణించారన్న ఆరోపణపై దర్యాప్తు జరిపించడానికి రెవిన్యూమంత్రి నిరాకరించినందుకు నిరసనగా ఒరిస్సా అసెంబ్లీ నుండి కమ్యూనిస్టు సభ్యులు మినహా ఇతర ప్రతిపక్ష పార్టీల సభ్యులందరూ వాకౌట్ చేశారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ బిజు పట్నాయక్ వాకౌట్‌కు నాయకత్వం వహించారు. సభాకమిటీచేత ఆ దర్యాప్తు జరిపించాలనే సూచనను స్పీకర్ నిరాకరించినందుకు కూడా నిరసన తెల్పుతున్నామని శ్రీ పట్నాయక్ చెప్పారు.

శ్రీ బి. కె. జెనా అనే ప్రగతి పార్టీ సభ్యుడు తెచ్చిన వాయిదా తీర్మానం ద్వారా ఈ ఆకలిమరణాల ప్రస్తావన సభలో వచ్చినది. ఆ వ్యక్తులు కలుషితాహారంవల్ల మరణించారని రెవిన్యూ అధికారుల అభిప్రాయం రసాయిక పరీక్ష నివేదిక ఇంకా అందలేదని రెవిన్యూమంత్రి శ్రీ దాస్ చెప్పారు.

ఇజ్రాయిల్ కొత్త ప్రధాని పదవీస్వీకారం

జరూసలెమ్, జూన్ 4 (రాయిటర్)

పదవీ విరమణ చేస్తున్న ఇజ్రాయిల్ ప్రధాని శ్రీమతి గోల్డామీర్ నేడు అధికారపంగా తమ పదవీబాధ్యతలను కొత్త ప్రధాని యిట్జాక్ రాబిన్‌కు అప్పగించారు. ఆయనకు తమశుభాకాంక్షలను అందచేశారు రక్షణమంత్రి మోషేదయాన్ విదేశాంగమంత్రి అబ్బాఇబన్ కూడా నేడు పదవీవిరమణ చేశారు.

బెంగాల్ ఉపఎన్నికలో కమ్యూనిస్టు గెలుపు

కలకత్తా, జూన్ 4 (పి.టి.ఐ)

ఎంటల్లీ అసెంబ్లీ స్థానాన్ని కమ్యూనిస్టు పార్టీదక్కించుకోగలిగినది శచీంద్రకుమార్ దార్ 4 వేల మెజారిటీతో ఇండిపెండెంట్ అభ్యర్థి కంసుల్‌హందాను ఓడించారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ గనీ మరణంవల్ల ఖాళీ ఏర్పడిన ఈ స్థానానికి కాంగ్రెస్ పోటీచేయలేదు. కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో పనిచేస్తున్న అభ్యుదయ ప్రజాస్వామిక సంఘటనలో భాగస్వామి అనే విషయం బహుశా పాఠకులకు విదితమే.

ఇజ్రాయిల్–సిరియా సేనల ఉపసంహరణకు ఒప్పందం

జెనీవా, జూన్ 4 (యు.పి.ఐ.)

సేనలు, ఆయుధాల ఉపసంహరణకు సంబంధించి రేపు (భారత కాలమానంప్రకారము మధ్యాహ్నం 2–30 గంటలకు) ఇక్కడ సంతకాలు జరపడానికి ఉద్దేశించిన అన్ని పత్రాలు, పటాలకు ఇజ్రాయిల్–సిరియా కార్యాచరణ బృందాలు నేడు తుది రూపమిచ్చినవి.

ఈతుది సన్నాహాల సమావేశం రెండుంబావు గంటలపాటు సాగింది.

రేపు స్థానిక కాలమానం ప్రకారం 10 గంటలకు పత్రాలు, పటాలపై సంతకాలు జరుగుతాయి. ఈ పత్రాలు, పటాలలో సేనలు, ఆయుధాలను ఎక్కడివరకు ఉపసంహ

పంచాంగం

బుధవారం, జూన్ 5

స్వస్తిశ్రీ చాంద్రమాన ఆనందనామ సంవత్సర జ్యేష్ఠ కృష్ణ పాడ్యమి రాత్రి (తెల్లవారు జామున) గం. 5–12 నిముల వరకు తదుపరి విదియ జ్యేష్ఠ రాత్రి గం. 10.28 నిముల వరకు తర్వాత మూల వర్జ్యం లేదు.

ఉదయము పయాణములకు, ఉద్యోగ ప్రయత్నములకు కొత్త వ్యాపారముల ప్రారంభమునకు శుభము.

మధ్యాహ్న సాయంసమయముల క్రీడా రంగ సంబంధ విషయములకూ బహిరంగ సభలకు శుభము.

వ్యాపార రంగం:– వెండి బంగారములు స్టాకులు షేర్ల ధర హెచ్చును. మానెలు, మానెగింజలు, ప్రత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్ర భూమి

బుధవారం, జూన్ 5

నచ్చచెప్పడం వృధా

ఒక పరిణామానికి మితిమీరి అనుస్పందించడం లాగే అంతు లేకండా నచ్చజెప్పడం కూడా వృధా:–భారతదేశం నుంచి వీచే ప్రతిచిన్నగాలికి పాక్ ప్రధాని భుట్టోగారు వాంటికికారంపూసుకొన్నట్టు మితిమీరి గంతులు వేస్తుంటారు:–మన దేశం మీద అభాండాలు వేస్తుంటారు:–ఆయనగారికి నచ్చజెప్పడానికి మన ప్రభుత్వం అంతూపొంతూ లేని ప్రయత్నాలుచేస్తుంటుంది:–అది అర్థంలేని శ్రమ:–ఫలితం లేని క్రియ:–ఈనెల 10వ తేదీన అధికారుల స్థాయిలో ఇండియా–పాక్ సమావేశం జరగవలసింది:–దాన్ని పాక్ ప్రధానిభుట్టోగారు ఏకపక్షంగా రద్దు చేసుకొన్నారు:–భారత దేశం అణుపరీక్ష జరపడం ఆయనకు ఆగ్రహంకలిగించింది:–ఇండియా అణుపరీక్ష జరిపి,ఉభయదేశాల శుద్ధి ఇప్పుడిప్పుడే నెలకొంటున్న సామరస్య వాతావరణాన్ని చెడగొట్టిందని భుట్టోగారు అభాండంవేసారు:–ఆవిషయాన్ని అవాకరతూ డోలు వాయిస్తున్నారు:–భుట్టో మాటల్లో సబబు కనిపించడంలేదని మన విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్‌గారు మొన్న ఆశ్చర్యపోయారు:–అణుశక్తి పరీక్ష కేవలం శాంతియుత ప్రయోజనాల కోసమే ఇండియా జరిపినట్టు నూటఒక్క సారి భుట్టోగారికి హామీఇచ్చారు:–అణుపరీక్ష ధ్యేయాలేమిటో ఇంకొక్కసారి నచ్చజెప్పారు:–మనసంకల్పాలూ ఉద్దేశాలూ నిర్మలమైనవని తిరిగి ప్రకటించారు:–మన ప్రభుత్వ ప్రతినిధులు పదేపదే ఇలాసంజాయిషీ ఎందుకు ఇచ్చుకొంటున్నారో బోధపడదు:–అలామాటాడుతూ సాధించిన ఘనవిజయం విలువ పోగొడుతున్నారు:–ఇండియా మీద అభాండాలు వేయడానికి ఏచిన్న సాకు దొరికినా భుట్టోగారు పూర్తిగా వినియోగించుకొని అట్టహాసం చేసి రచ్చకెక్కుతారని నిఖిల ప్రపంచానికి తెలుసును:–ఇండియామీద అక్కసు ఉన్న రాజ్యాలన్నీ ఆయనకు పక్కతాళం వేస్తుంటాయి:–అణుపరీక్ష జరిపేహక్కు మనకు పూర్తిగా ఉంది:–అది భుట్టోగారికి ఇష్టం లేకపోతే మనంఆందోళన చెందడం అనవసరం;–జూన్ 10 సమావేశాన్ని ఏకపక్షంగా రద్దు చేసుకొంటే నష్టం పాకిస్తాన్‌దేగాని మనది కాదు:–ఇంతకూ అది స్వల్ప ప్రయోజనాల సాధన కోసం మాత్రమే మొదట్లో ఏర్పాటైంది:–భారత, పాకిస్తాన్‌ల మధ్య తంతి-తపాలా సౌకర్యాలనూ, టెలికమ్యూనికేషన్ సౌకర్యాలనూ పునరుద్ధరించడానికి ఉద్దేశించిన సమావేశమది:–పాకిస్తాన్‌కు అది అక్కర లేకపోతే మనకు కూడా అక్కర లేదు:–అందువల్ల మనకు గుడ్డి గవ్వ నష్టంరాదు:–అయ్యో,సమావేశం రద్దయిందంటూ విచారించడం దేనికి:భుట్టోగారికి నచ్చజెప్పడం దేనికి:

భుట్టోగారు ఇలా ప్రవర్తిస్తున్నందుకు ఆశ్చర్యపడనక్కర లేదు:– ఆయన సహజధోరణే అది:– మన అణుశక్తి పరీక్షవల్ల పాకిస్తాన్‌కు లవలేశమైనా హానిజరగదని ఆయనకు తెలుసును:– తెలిసితెలిసీ అభాండాలు వేస్తున్నారంటే ఆయనకు వేరే ప్రయోజనాలు ఉన్నాయి:– కాబట్టి ఆయన విపర్యాన్ని నిర్లక్ష్యం చేయడమే సముచితం:– కేంద్రం ఒకసారి చెప్పి చూసింది:– పదిసార్లు చెప్పి చూసింది:– ఇంకా ఆపివేయడం యుక్తం:– పదేపదే సంజాయిషీ ఇచ్చుకొంటూ వస్తే ప్రపంచ దృష్టిలో మనం లోకువయ్యే ప్రమాదంకూడా రావచ్చును:– ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ గారు దేశ సంచారంచేస్తూ ప్రతిచోటా అణుపరీక్ష విషయంలో మన సదుద్దేశాలు గురించి మన ప్రజలకు అదేపనిగా వివరిస్తున్నారు;– చెప్పిందే చెప్పడం విసుగుపుట్టిస్తుంది:– మనకు సంజాయిషీ అక్కరలేదు:– ఈ విధంగా పరోక్షంగా ఇతర దేశాలకు నచ్చజెబుతున్నారంటే మన సంజాయిషీలో వాళ్లకు అంత కంటె అక్కరలేదు:– మన స్నేహరాజ్యాలు మనని మెచ్చుకొంటున్నాయి:– మన మీద అక్కసు ఉన్న రాజ్యాలు మనల్ని విమర్శిస్తున్నాయి:– ఎన్నిసార్లు చెప్పినా ఈ పరిస్థితి మారదుగదా! శ్రీ స్వరణ్‌సింగ్ గారు ఒక మెట్టు మీదికి వెళ్ళి అణుపరీక్షవల్ల గొప్ప ప్రయోజనాన్ని ఇప్పటికే సాధించేసినట్లు మాట్లాడేస్తున్నారు:– ఇల్లలకగానే పండుగకాదు:–మనంగా ప్రచారం చేస్తున్న ఫలితాలను సాధించిన తర్వాత అప్పుడు మాట్లాడితే బాగుంటుంది:–కొండల్ని పిండి చేసి నదుల గతులు మార్చేస్తామనడంకంటే కారాపూర్ అణు విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పాదన మరికొంతం పెంచగలిగితే అదే పదివేలు:–

ఇక భుట్టోగారి విషయం:– ఇండియాతో సత్సంబంధాలు ఆయనకు అక్కరలేదని స్పష్టమైంది:– ఆయన పథకాలు వేరే ఉన్నాయి:–భారత ఉపఖండంలో సుస్థిరశాంతి నెలకొల్పడంఆయన ఉద్దేశం కానేకాదు:–మొదటినుండి పాకిస్తాన్ పాలకులందరూ తమ దేశ ప్రజలలో భారతదేశంపట్ల ద్వేషాన్ని పురిగొల్పుతూనే వచ్చారు:–ఆ ప్రాతిపదికపైనే వాళ్ళు అధికారంలో నిలదొక్కుకోగలిగారు:–అంతరంగికసమస్యల నుండి వాళ్ల ప్రజల దృష్టిని మరల్చడానికి అదొక విద్యా:– అణ్వస్త్రాల బాధుల ప్రమాదం నుండి పాకిస్తాన్‌ను రక్షిస్తామని అగ్రరాజ్యాలు గ్యారంటీ ఇవ్వాలంటూ భుట్టోగారు ప్రస్తుతం కొత్త నినాదం లేవదీసారు:– దానికి కొన్ని ముస్లిం రాజ్యాలు వంతపాడుతున్నాయి:– మన ప్రభుత్వంకేవలం ఆశావాదంతో కాలక్షేపంచేసి లాభంలేదు:– భుట్టోగారు మన స్నేహాన్ని కోరవలసిన అగత్యం ఇప్పుడే ముంది? యుద్ధ భైదీలందరూ క్షేమంగా పాకిస్తాన్ చేరుకొన్నారు:–క్రిందటి యుద్ధంలో మన సేనలు ఆక్రమించుకొన్న పాక్ భూభాగాలన్నింటిని మన ప్రభుత్వం తిరిగి ఇచ్చివేసింది:– ఆమేరకు భుట్టోగారికి మనతో అవసరం తీరిపోయింది:–మళ్ళీ ఎప్పటివలె కయ్యానికి కాలుదువ్వే మనస్తత్వం ప్రదర్శిస్తున్నారు:– యదార్థాలన్నింటిని గుర్తించికొంతికోసంప్రయత్నాలు చేస్తూ ఎంతుకైనా మంచిదని మన జాగ్రతలో మనంఉండడం చాలా అవసరం;–ఈ మాటే ప్రధాని ఇందిరాగాంధీగారు మొన్న హిమాచల్‌ప్రదేశ్‌లోఒక చోట అన్నారు:–భుట్టోచేసేప్రతి విమర్శకూ జవాబు చెప్పడం వృధా:–మేల్కొని నిద్రనటిస్తున్న వారిని ఎవరూ నిద్రలేపలేరు:–

తెలంగాణాకు న్యాయం చేకూర్చేటు గోదావరి జలాల కేటాయింపు

ట్రిబ్యునల్ ఎదుట రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదించాలని ముఖ్యమంత్రికి కర్షక సమితివిజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 4 (పి.టి.ఐ)

గోదావరి జలాలను నాలుగుచోట్ల విడివిడిగా కేటాయించాలనీ, ఆరు ముఖ్య ఉపనదుల జలాలనుకూడా వేర్వేరుగా కేటాయించాలని గోదావరి నదీజలాల ట్రిబ్యునల్‌ను రాష్ట్ర ప్రభుత్వం కోరాలని తెలంగాణా ప్రాంతీయకర్షక సమితి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావుకు విజ్ఞప్తి చేసింది.

కర్షకసమితి పక్షాన ముఖ్యమంత్రికి గత ఆదివారంనాడు సమర్పించిన మెమొరాండంలో, గోదావరినదిపై ఈ కింద పేర్కొన్న నాలుగుచోట్ల విడివిడిగా నీటిని, కేటాయించాలని సూచించారు. (1) మహారాష్ట్రలో మరాట్వాడా ప్రాంతంలోని జైక్వాడి, (2) పోచంపాడు, (3) ఇచ్చంపల్లి, (4) పోలవరం లేదా భద్రాచలం. ఈక్రింది ఆరు ముఖ్య ఉపనదుల జలాలను కూడా వేర్వేరుగా కేటాయించాలని కోరారు. మంజీరా, పెన్‌గంగ, పాణహిత, శబరి, పూర్ణా, ఇంద్రావతి.

ఒక్క భద్రాచలంవద్ద నీటి ప్రవాహాన్ని ఆధారం చేసుకొని గోదావరి జలాలను పంపిణీ చెయ్యడమనే విధానాన్ని కర్షకసమితి వ్యతిరేకించినది.

కృష్ణానదీజలాలను ఈ పద్ధతిలో పంపిణీ చెయ్యకపోవడంవల్ల ఆంధ్రప్రదేశ్‌కు తెక్కకు మాత్రమే నీటి పంపిణీ జరిగిందికాని, ఆతరజిల్లాల్లో ప్రయోజనం లేదని ఆ మెమొరాండంలో చెప్పారు.

మరాట్వాడా ప్రాంతంలోని జైక్వాడి ప్రాజెక్టును పూర్తిగా కావలసిన 58 శతకోటి ఘనపుటడుగుల నీరును కేటాయించిన తర్వాత కూడా 210 శతకోటి ఘనపుటడుగుల నీరు ఉన్నప్పటికి, తెలంగాణా అవసరాలను పూర్తిగాతీర్చే ప్రాజెక్టును కాకుండా 66 శతకోటి ఘనపుటడుగుల నీటిని మాత్రమే వినియోగించుకునే ప్రాజెక్టును పోచంపాడువద్ద కుంకారు చెయ్యడంద్వారా తెలంగాణా ప్రజలకు బాలా అన్యాయం జరిగిందని ఆ మెమొరాండంలో వివరించారు.

మరాట్వాడా ప్రజల ప్రయోజనాలకు తెలంగాణా ప్రజలు వ్యతిరేకులు కారనీ, మరాట్వాడా ప్రాంతం న్యాయమైన అవసరాలకు భంగం కలుగనిరీతిలో, గోదావరి జలాలలో తమకు న్యాయమైన వాటా లభించాలని మాత్రమే వారు కోరుతున్నారని ఆ మెమొరాండంలో చెప్పారు.

కాళేశ్వరం పునర్నిర్మాణం తర్వాతనే పొందుపరచిన సూత్రాల ప్రకారం కూడా, తెలంగాణాకు పోచంపాడువద్ద 210 శతకోటి ఘనపుటడుగుల నీటిని కేటాయించాలని ఉంటుందనీ, ఈ అంశాన్ని ట్రిబ్యునల్ ఎదుట గట్టిగా వాదించాలనికూడా కర్షక సమితి విజ్ఞప్తి చేసింది.

ఈవిషయంపై కర్షకసమితి పక్షానకూడా ట్రిబ్యునల్‌కు విజ్ఞప్తి చెయ్యడంజరుగుతుందనీ, పరిస్థితిని ముఖ్యాన్ని ప్రజలకుకూడా వివరించడలచామని ఆ మెమొరాండంలో తెలిపారు.

ఈవివరాన్ని పరిశీలించేనిమిత్తం అధికారులను, సమితి ప్రతినిధులను చర్చలకు అహ్వానించనున్నట్టు ప్రతినిధి వర్గానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని కర్షకసమితి జారీచేసిన పత్రికా ప్రకటనలో చెప్పారు.

స్టేషన్ డైరెక్టరుగా బాలగురుమూర్తి

హైదరాబాద్, జూన్ 4

శ్రీ పి. బాలగురుమూర్తి ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం స్టేషన్ డైరెక్టరుగా ఈనెల 8వ తేదీన పదవీస్వీకారం చేశారు. ఇంతకుముందువరకు ఈ పదవిలోఉన్న శ్రీ టి. ఆర్ మురళీధరన్ టెలివిజన్ ప్రసారాల నిర్వహణలో శిక్షణ నిమిత్తం విదేశాలకు వెళ్ళారు.

సచివాలయ సిబ్బంది ఆందోళన విరమణ

(1వ పేజీ తరువాయి)

చారు. సమావేశానంతరం శ్రీ చొక్కారావు విలేకరులతో మాట్లాడుతూ న్యాయశాఖ కార్యదర్శి స్వయంగానే సెలవుమీద వెళ్ళారని చెప్పారు. న్యాయం జరుగుతుందని ఉద్యోగులకు హామీ ఇచ్చామనీ, పనిలో చేరమన్నామని కూడా చెప్పారు.

వేరే కార్యాలయాలలో సానుభూతి ప్రకటన

స్టేనోపై పోలీసు హింసకు నిరసనగా అంటూ నేడు నగరంలోని ఇతర ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా శాఖాధిపతుల కార్యాలయాలలో సిబ్బంది రెండుగంటల సేపు పని మానివేశారు.

పోయిన పైళ్ళ గురించి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తిరిగి వచ్చిన తర్వాత రెవెన్యూబోర్డు సభ్యునికేత దర్యాప్తు జరిపిస్తారు.

న్యాయశాఖ కార్యదర్శి శ్రీ సుబ్బారావు నేటి నుండి వదిరోజులు సెలవు తీసుకుని వెళ్ళారు.

పోలీసుల ఖండన

వెంకటేశ్వర్లును నేర పరిశోధనా విభాగంలో కొట్టడం కాని అమర్యాదగా మాటటం కాని ఏమీ జేయలేదని పోలీసులు నేడు స్పష్టం చేశారు.

పైళ్ళ గల్లంతు వ్యవహారంలో ముఖ్య అనుమానితుడు గనుక ఆయనను ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించారని, తర్వాత ఆయన సూచనపైనే ఆయన ఇంటిని సోదా జేయడం జరిగిందనీ, తర్వాత ఆయనను వదిలేశామని పోలీసులు చెప్పారు.

మర్నాడు శ్రీ రమ్మని వెంకటేశ్వర్లును అధికారులు కోరారని, ఆయనఅలాగే వచ్చాడని, అప్పుడు తనను బెదరిస్తున్నారని చెప్పాడని వారు వివరించారు. ఈ బెదరింపును గురించి దర్యాప్తు జేయడానికి పోలీసువారంతాడు రమ్మని నేర విభాగం డిప్యూటీ కమిషనర్ శ్రీ వెంకటేశ్వర్లును కోరారు. బెదరింపులకు ఆస్కారం లేకుండా పోయిన పైళ్ళ గురించి దర్యాప్తు జరిపిస్తామని ఆయనకు హామీఇవ్వడం జరిగింది.

పోలీసువారంతాడు శ్రీ వెంకటేశ్వర్లు నేర పరిశోధనా విభాగానికి రాకుండా సచివాలయానికి వెళ్ళి గౌరవ పృచ్ఛించాడని పోలీసులు అన్నారు. పైళ్ళ చోరీపై సమగ్రమైన దర్యాప్తు జరపకుండా నిరోధించడానికి బుద్ధి పూర్వకంగా ప్రేడ్ యూనియనిజంను దీనిలో ప్రవేశపెట్టారని వారు అన్నారు.

పాలసేకరణ ధర లీటరుకు 20 పైసలు హెచ్చింపు

హైదరాబాద్, జూన్ 4 (పిటిఐ)

ఆంధ్రప్రదేశ్ డైరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పరిధిలోలేని డైరీలు, అనగా విశాఖపట్టణం, నెల్లూరు,చిత్తూరు, కర్నూలు అనంతపురం డైరీలు, మైదుకూరు, కొత్తగూడెం,శ్రీకాకుళం, నిర్మల్, రామచంద్రపురం,పాలసేకరీకరణ కేంద్రాల పాలసేకరణధరను లీటరుకు ఇరవై పైసలంతమేర పెంచినది. పాల ఉత్పత్తిదారులను ప్రోత్సహించడానికై ప్రభుత్వం సేకరణ ధరను పెంచినది.

పాలసేకరణ ధరతోపాటు విక్రయధర కూడా లీటరుకు పదహారు పైసల మొత్తాన రేపటినుండి పెంచారు. నెయ్యి ధర కిలో 18 రూపాయలకు తగ్గించారు.

మూలధన సేకరణకు ఏడు కంపెనీలకు అనుమతి

న్యూఢిల్లీ, జూన్ 4

5 కోట్ల 45 లక్షల రూపాయల మేరకు మూలధనం సేకరించేందుకు ఈ క్రింది ఏడు కంపెనీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

1. లూకాస్ టి.వి.ఎస్. లిమిటెడ్ (మద్రాసు), 2. బైమెటల్ బేరింగ్స్ లిమిటెడ్ (మద్రాసు), 3. టెక్స్టైల్ ప్రాసెసింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (కలకత్తా),4. జాష్టింగ్ టి కంపెనీ(ఇండియా) లిమిటెడ్, 5. మాకుమ్ టి కంపెనీ (ఇండియా) లిమిటెడ్, 6. సిద్ధార్థ పెరో అల్లాయ్స్ లిమిటెడ్ (కలకత్తా), 7. మోడి రబ్బర్ లిమిటెడ్.

సంగీత, నృత్య పరీక్షలు వాయిదా

(ఆంధ్రభూమి పత్రికి)

హైదరాబాద్, జూన్ 4

ఈనెల 6 నుండి జరుగవలసిన సంగీతం, నృత్యం సర్టిఫికెట్, డిప్లొమా పరీక్షలు వాయిదాపడినవి. ఇవి ఏతేదీలలో జరిగేది తర్వాత ప్రకటిస్తారు.

యువతరం గురుతర బాధ్యతలు

ఈనాడు భారతదేశం తన ఆశలనూ, ఆశయంలనూ యువకులపై కేంద్రీకరించి భవిష్యత్తులోకిఎదురుచూస్తోంది. అందుచేతనే దేశ భవిష్యత్తు యువకుల చేతులో ఒడుదుడుకులు లేకుండా నిశ్చింతగా వుండడానికి వీలుగా యువకులలో సత్ప్రవర్తన క్రమశిక్షణ, సహనం, అవగాహన, మంచి పని చేయడంలో వెరవని నిర్భయం, సత్యం ఎడల పగార విశ్వాసంవంటి గుణగణాలను పెంపొందింపవలసిన అవసరాన్నిగూర్చి మన నాయకులు అనునిత్యం గట్టిగా పేర్కొంటూ వస్తున్నారు.

మనది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం. మనం ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా దీనికి ఒక స్వరూపాన్ని కల్పిస్తున్నాం. పౌరులు వారు యువకులైనా కానివ్వండి, లేక వయోజనులైనా కానివ్వండి–వారు కొంతమేరకు రాజకీయ పరిజ్ఞానాన్ని, వర్తమాన సమస్యల అవగాహనను, కలిగివున్నప్పుడే ఈ ఓటు హక్కు సద్వినియోగపరచుకోగలుగుతారు.

విద్యార్థులలో అశాంతి

ఈనాటి ప్రధాన సమస్య విద్యార్థులలో తరచు కనిపించే అశాంతి. ఇది ఒక్క భారతదేశంలోనే కాదు ప్రపంచమంతటా వుంది. విద్యార్థి దేన్నీ పట్టించుకోకుండా నిర్లిప్తంగా వుండలేడనేది వాస్తవం. తనదం జరుగుతోంది వారు అయోమయంలో పడిపోతున్నారు అందువల్ల యీ అయోమయావస్థలో విద్యార్థులు, ఏదైనా ఒక సంఘటన జరిగితే వెనుకముందూ ఆలోచించకుండా ఆ ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్నారు. అంతేకాదు కాస్త తీవ్రమైన ధోరణినే అవలంబిస్తున్నారు. అలా బహిరంగంగా విద్యార్థులు రంగంలోకి తప్పనిసరై దిగవలసివస్తోంది. శాంతి భద్రతలను పరిరక్షించేవారితో తలపడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది

బాలా దురదృష్టకరమైన ధోరణి యిది. దీనిని ప్రజానాయకులు గట్టిగా నిరుత్సాహపరచాలి. ఈధోరణిని అణచివేయడంకన్న అవగాహన చేసుకోవడం అవసరం అందించడంకన్నఒకస్థాయిమేరపరిపరించడం అవసరం.విద్యార్థులలోఅశాంతికి సంబంధించిన సమస్య–విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం అనే మాటను నేను వాడదలచుకోలేదు. ప్రధానంగా సామాజిక సమస్య కాలాన్నిబట్టి ఉత్పన్నమయ్యే సమస్య. ఈ పరిస్థితుల్లో విద్యార్థులను తమ రాజకీయ చదరంగంలో పావులుగా ఉపయోగించకుండా జ్ఞానార్జనా మందిరాల పవిత్రతను కలుషితం చేయకుండా ఇటు రాజకీయ వేత్తలకు, అటు విద్యావేత్తలకు హృదయపూర్వకమైన విజ్ఞప్తి చేయడమే విజ్ఞుడైన వారు చేయాల్సినది.

విద్యార్థులలో అశాంతిని రేకెత్తించే కారణాలేవో తెలుసుకోవాలంటే ముందుగా భారతదేశంలో ప్రస్తుతం వున్న ఆర్థిక సమస్యలను గురించి ఒకసారి పరిశీలించాలి ఎందుకంటే సాంఘిక సమస్యలకన్నా ఆర్థిక సమస్యలు పస్తుతః చూస్తుండగానే ప్రకోపించే స్వభావం కలవి. అంతేకాదు పెద్దదా కారణం లేకుండానే రాజుకుని రగుల్కొంటాయి. అందుకనే నిరుద్యోగ మనే పెనుభూతం, మన జాతీయ స్వరూపాన్నే చిన్నాభిన్నం చేయడానికి తలపడిన తొలి ప్రమాదంఅని పేర్కొనవలసివస్తోంది విద్యాలయాల నుంచి విద్యార్థులు బైటికి రాగానే నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనక తప్పదనీ, అందువల్ల తాము పడ్డకష్టమూ, తాము చేసిన త్యాగాలు అన్నీ నిష్ప్రయోజనమేననీ విద్యార్థులు దురదృష్టవశాత్తూ తప్పుగా ఆలోచిస్తున్నారు. ఇందువల్ల ఒక విధమైన నిస్పృహ, నిరుత్సాహాలు ఏర్పడి ఒక్కొక్కప్పుడు చదువుకొనే రోజుల్లోనే వారిలో ఏర్పడి–అవి క్రమక్రమంగా రాజుకొనే అవకాశం చిక్కినప్పుడు బైటపడి విధ్వంసానికి కారణమవుతున్నాయి. ఈ నాడు మన దేశం ఎదుర్కొంటున్న సాంఘిక – ఆర్థిక క్లిష్టకాలానికి యిదొక్క గుర్తు.

అందుచేత విద్యార్థులలో అశాంతికి సంబంధించిన సమస్య ఒక విధంగా ఉద్యోగకల్పనకు సంబంధించిన సమస్య. ఉద్యోగావకాశాలను కల్పించాలంటే నిర్మాణాత్మకమూ, పృజనాత్మకమూ అయిన పరిష్కార విధానాన్ని అనుసరించవలసి వుంటుంది. ఈ విధానం విద్యార్థులలో గాఢంగా నాటుకుపోయిన నిరుత్సాహ నిస్పృహలను తొలగించడమేకాక వారిలో ఒకవిధమైన విశ్వాసాన్నీ, ఆశనూ కల్పించేదిగా వుండాలి.

క్రొత్త దృక్పథం

గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ఉద్యోగావకాశాల సమస్యను పరిష్కరించడానికి పంచవర్ష ప్రణాళిక ఒకనూత్న పద్ధతిని రూపొందించింది. ఈ విషయాన్ని గురించి ప్లానింగు కమీషన్ ఇలా పేర్కొన్నది: సాధ్యమైనంత యెక్కువ మంది ప్రజలకు లాభసాటియైన ఉపాధి కల్పించడమే ఉద్యోగ విధానం లక్ష్యమై

(మిగతా 3 వ పేజీలో)

భాట్టం శ్రీరామమూర్తి

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి

నిరసిస్తూవున్న తరిసకాల ప్రభావానికి అతను చాలా తేలిగ్గా లోనవుతూ వుంటాడు. అతని పరిసరాలు తరచుగా రాజకీయ, ఆర్థిక, సాంఘిక పరిస్థితులమీద ఆధారపడి వుంటుంటాయి. ప్రాంతీయ సంకుచితత్వం వల్ల తలెత్తే రాజకీయ సమస్యలూ, మతపరమైన, భాషాపరమైన గొడవలవల్ల తలెత్తే సాంఘిక ఉద్రిక్తతలూ, ఆహార కొరతవల్లా ఆకాశాన్ని అంటే ధరలవల్లా ఎదురయ్యే ఆర్థిక పరిణామాలూ. కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో జరిగే చిన్నచిన్న జగడాలవల్ల తలెత్తే విద్యా విషయికమైన అశాంతి–వీటన్నిటి వల్లా విద్యార్థులు దిగ్భ్రాంతులు కావడం జరుగుతోంది. వారు అయోమయంలో పడిపోతున్నారు అందువల్ల యీ అయోమయావస్థలో విద్యార్థులు, ఏదైనా ఒక సంఘటన జరిగితే వెనుకముందూ ఆలోచించకుండా ఆ ప్రవాహంలో పడి కొట్టుకుపోతున్నారు. అంతేకాదు కాస్త తీవ్రమైన ధోరణినే అవలంబిస్తున్నారు. అలా బహిరంగంగా విద్యార్థులు రంగంలోకి తప్పనిసరై దిగవలసివస్తోంది. శాంతి భద్రతలను పరిరక్షించేవారితో తలపడవలసిన పరిస్థితి ఏర్పడుతోంది

బాలా దురదృష్టకరమైన ధోరణి యిది. దీనిని ప్రజానాయకులు గట్టిగా నిరుత్సాహపరచాలి. ఈధోరణిని అణచివేయడంకన్న అవగాహన చేసుకోవడం అవసరం అందించడంకన్నఒకస్థాయిమేరపరిపరించడం అవసరం.విద్యార్థులలోఅశాంతికి సంబంధించిన సమస్య–విద్యార్థులలో క్రమశిక్షణా రాహిత్యం అనే మాటను నేను వాడదలచుకోలేదు. ప్రధానంగా సామాజిక సమస్య కాలాన్నిబట్టి ఉత్పన్నమయ్యే సమస్య. ఈ పరిస్థితుల్లో విద్యార్థులను తమ రాజకీయ చదరంగంలో పావులుగా ఉపయోగించకుండా జ్ఞానార్జనా మందిరాల పవిత్రతను కలుషితం చేయకుండా ఇటు రాజకీయ వేత్తలకు, అటు విద్యావేత్తలకు హృదయపూర్వకమైన విజ్ఞప్తి చేయడమే విజ్ఞుడైన వారు చేయాల్సినది.

విద్యార్థులలో అశాంతిని రేకెత్తించే కారణాలేవో తెలుసుకోవాలంటే ముందుగా భారతదేశంలో ప్రస్తుతం వున్న ఆర్థిక సమస్యలను గురించి ఒకసారి పరిశీలించాలి ఎందుకంటే సాంఘిక సమస్యలకన్నా ఆర్థిక సమస్యలు పస్తుతః చూస్తుండగానే ప్రకోపించే స్వభావం కలవి. అంతేకాదు పెద్దదా కారణం లేకుండానే రాజుకుని రగుల్కొంటాయి. అందుకనే నిరుద్యోగ మనే పెనుభూతం, మన జాతీయ స్వరూపాన్నే చిన్నాభిన్నం చేయడానికి తలపడిన తొలి ప్రమాదంఅని పేర్కొనవలసివస్తోంది విద్యాలయాల నుంచి విద్యార్థులు బైటికి రాగానే నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనక తప్పదనీ, అందువల్ల తాము పడ్డకష్టమూ, తాము చేసిన త్యాగాలు అన్నీ నిష్ప్రయోజనమేననీ విద్యార్థులు దురదృష్టవశాత్తూ తప్పుగా ఆలోచిస్తున్నారు. ఇందువల్ల ఒక విధమైన నిస్పృహ, నిరుత్సాహాలు ఏర్పడి ఒక్కొక్కప్పుడు చదువుకొనే రోజుల్లోనే వారిలో ఏర్పడి–అవి క్రమక్రమంగా రాజుకొనే అవకాశం చిక్కినప్పుడు బైటపడి విధ్వంసానికి కారణమవుతున్నాయి. ఈ నాడు మన దేశం ఎదుర్కొంటున్న సాంఘిక – ఆర్థిక క్లిష్టకాలానికి యిదొక్క గుర్తు.

అందుచేత విద్యార్థులలో అశాంతికి సంబంధించిన సమస్య ఒక విధంగా ఉద్యోగకల్పనకు సంబంధించిన సమస్య. ఉద్యోగావకాశాలను కల్పించాలంటే నిర్మాణాత్మకమూ, పృజనాత్మకమూ అయిన పరిష్కార విధానాన్ని అనుసరించవలసి వుంటుంది. ఈ విధానం విద్యార్థులలో గాఢంగా నాటుకుపోయిన నిరుత్సాహ నిస్పృహలను తొలగించడమేకాక వారిలో ఒకవిధమైన విశ్వాసాన్నీ, ఆశనూ కల్పించేదిగా వుండాలి.

క్రొత్త దృక్పథం

గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ఉద్యోగావకాశాల సమస్యను పరిష్కరించడానికి పంచవర్ష ప్రణాళిక ఒకనూత్న పద్ధతిని రూపొందించింది. ఈ విషయాన్ని గురించి ప్లానింగు కమీషన్ ఇలా పేర్కొన్నది: సాధ్యమైనంత యెక్కువ మంది ప్రజలకు లాభసాటియైన ఉపాధి కల్పించడమే ఉద్యోగ విధానం లక్ష్యమై

(మిగతా 3 వ పేజీలో)

కళ్యాణ్ సమీపాన బోటు మునిగి 15 మంది మృతి

బొంబాయి, జూన్ 4 (పి.టి.ఐ)

బొంబాయికి 50 కిలోమీటర్ల దూరంలోని కళ్యాణ్ సమీపాన గాంధారినదిలో బోటు మునిగిపోయిన దుర్ఘటనలో నలుగురు పురుషులు, 11మంది స్త్రీలు మొత్తం 15 మంది మరణించారు.

ఈ ప్రమాదం నిన్న సంభవించినది. ఇంతవరకు 15 మంది మృతదేహాలు లభించినవి.

నలుగురు పురుషులు, ఇద్దరు స్త్రీలు, ఈదుతూ ఒడ్డుకు వచ్చారు.

26మంది ప్రయాణికులతో బోటుబయలు దాటుతుండగా, పెనుగాలివల్ల ఉవ్వెత్తున లేచిన అలలకు తట్టుకోలేక బోటు మునిగింది ఇద్దరు మహిళలతోసహా ఆరుగురు ప్రయాణికులు, సరంగు ఈదుకుని ఒడ్డుకు చేరారు.

ఆర్.టి.సి. చెయిర్మన్ ఇంటర్వ్యూ వేళలు

హైదరాబాద్, జూన్ 4

ఆర్.టి.సి. చెయిర్మన్ శ్రీ పి. నరసింగరావు తమ కార్యాలయంలో పగలు 11 గంటలనుండి 1 గంటవరకు మొత్తం రెండు గంటలసేపు ఇంటర్వ్యూలు ఇస్తారనీ, ఇతర సమయాలలో ఎవరినీ కలుసుకోరనీ, 62744 నెంబరు టెలిఫోన్ బేసి తర్సనల్ అసిస్టెంట్‌తో మాట్లాడే ముందే ఇంటర్వ్యూ సమయం నిర్ణయించుకుంటే బాగుంటుందని అవకాశం ఉందని ఆర్.టి.సి. సమాచార శాఖాధికారి ఒక ప్రకటనలో తెలియ జేసారు.

ఢిల్లీలో ఇరాన్ రక్షణ కళాశాల ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జూన్ 4

ఇరాన్ జాతీయ రక్షణ కళాశాలకు చెందిన 24గురు సభ్యులతో కూడిన బృందం ఒకటి ఇక్కడ రక్షణమంత్రి శ్రీ జగజీవన్‌రామ్‌ను కలుసుకొన్నది. ఇరాన్ ప్రతినిధివర్గానికి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ మోర్కి నాయకత్వంవహించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలలో రక్షణశాఖ కార్యదర్శి శ్రీ గోవిందనారాయణ్ కూడా పాల్గొన్నారు. రక్షణకు సంబంధించి ఈ ప్రతినిధులు అడిగిన అనేక ప్రశ్నలకు రక్షణమంత్రి, రక్షణశాఖ కార్యదర్శి సమాధానాలు చెప్పారు.

పారిశ్రామిక కార్మికులకు వాడకంధరల సూచి

న్యూఢిల్లీ, జూన్ 4

పారిశ్రామిక కార్మికులకు సంబంధించి అఖిలభారత స్థాయిలో వాడకం సరుకుల ధర సూచి 1974 ఏప్రిల్ మాసంలో (1960లో 100 పాయింట్లు ప్రాతిపదికగా తీసుకొని లెక్కగడితే) 288 పాయింట్లకు అంటే ఎనిమిదిపాయింట్లు పెరిగింది. (1949లో 100 పాయింట్లు ప్రాతిపదికగా త

యువతరం బాధ్యతలు

(2వ పేజీ తరువాయి)

వుంది. ఉద్యోగం అనేది వేతన రూపకమైన ఉద్యోగము, స్వయం ఉపాధికల్పన ఉద్యోగము అని రెండు వర్గాలుగా వుంటుంది. వేతనరూపకమైన ఉద్యోగానికి సంబంధించినంతవరకు ఐదవ ప్రణాళికలో తలపెట్టిన ఇతోధిక పెట్టుబడుల కార్యక్రమం విస్తృత ప్రాతిపదికపైన ఉద్యోగావకాశాలు కల్పించడానికి దోహదం కలిగిస్తుంది. ప్రత్యేకంగా ఎంపిక చేయబడిన పెట్టుబడి కార్యక్రమాలు సౌర్యమైనంత వరకు కార్మికులకు ఉద్యోగావకాశాలు కల్పించునటువంటివిగా వుండేట్లు చూడడం అవసరం. అయితే కేవలం వేతన రూపకమైన ఉద్యోగాలు సమస్యనుపూర్తిగా పరిష్కరించలేవు. కనుక వ్యవసాయం, లఘు పరిశ్రమలు వాణిజ్య వ్యాపార రంగాలలో స్వయం ఉపాధికల్పనకు విశేషావకాశాలు ఏర్పడడానికి వీలుగా తీవ్ర కృషి సలుప వలసివుంటుంది. పంచవర్ష ప్రణాళికలోని విధానానికి అనుగుణంగా, మన జనాభాలోని బీదవర్గాల వారికి యెక్కువ ఉద్యోగావకాశాలు కల్పించడానికి, ప్రస్తుతం కొద్దిమాత్రపు ఉద్యోగాలు చేస్తున్న వారి ఆదాయాలు పెరగడానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వవలసివుంటుంది.

కనీసావసరాల పథకం

ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకొనే ఆంధ్రప్రదేశ్ ఐదవ ప్రణాళికలో కనీస అవసరాల కార్యక్రమాన్ని పరిశీలించవలసి వుంటుంది. రాష్ట్ర పంచమ ప్రణాళికలోని దిగువ విషయాన్ని ఇక్కడ పేర్కొనదలచాను. నిరుద్యోగం, తక్కువ ఉద్యోగం, పేదరికానికి ముఖ్యకారణాలుగా వున్నాయి. కనుక భారీ యెత్తున అదనపు ఉద్యోగావకాశాలు కల్పించి, తద్వారా సమాజంలోని బీదవర్గాల ప్రజల కొనుగోలు శక్తిని ఇతోధికంగా యెక్కువచేసి ఈ సమస్యను పరిష్కరించడానికి యోచింపబడుతున్నది. అయితే, బీదవర్గాల ప్రజల ఆర్థిక శక్తి పెరిగినంతమాత్రాన అది జీవన స్థాయికి అవసరమైన ముఖ్యావసరవస్తువులకొనడానికి సేవలను ఉపయోగించుకొనడానికి సరిపోకపోవచ్చుననే విషయం గుర్తించబడింది. అందువల్ల పంచమ పంచవర్ష ప్రణాళికలో బీదవర్గాల ప్రజలకు విస్తృత ప్రాతిపదికపైన ఉద్యోగాలు, ఇతోధిక ధనార్జనసౌకర్యాలు కల్పించడానికి తోడుగా బీదవర్గాలు, వారికి ముఖ్య కనీస అవసరాలను తీర్చడానికి గాను కనీస అవసరాల కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రతిపాదించబడింది.

విద్యార్థి వర్గాన్ని, తరచుగా హింసా తర్కలకు దారితీసే అవాంఛనీయ కార్యకలాపాలనుండి మరలించడానికి వారికి శ్రేష్ఠతరమైన క్రీడా సౌకర్యాలు ప్రయోజనకరమైన వినోద కార్యక్రమాలు, జాతి నిర్మాణ కార్యక్రమాలలో గురుతర బాధ్యతలు కల్పించినట్లయితే, వారి శక్తియుక్తులు నిర్మాణాత్మక కార్యకలాపాలలో వినియోగించబడుతాయనడంలో సందేహంలేదు. ఈ ఆశయాలను పెంపొందించడానికి, సమాజశ్రేయస్సుకై పాటుపడడం, సమాజశ్రేయస్సునే ధ్యేయంగా పెట్టుకోవడం, ఈ విషయాలలో యువకులకు శిక్షణనివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 1972 అక్టోబరు నెలలో యువజన సర్వీసుల శాఖను ఏర్పాటుచేసింది. ప్రభుత్వం తీసుకొన్న ఈ చర్యను, విద్యావేత్తలు తల్లిదండ్రులు విద్యార్థులు కూడా ప్రశంసించారు. కొత్తగా ఏర్పడిన ఈ శాఖ అతిస్వల్పకాలంలోనే, అది తలపెట్టిన మహత్తర కార్యక్రమాలను ఆశయంలో పెట్టడానికి చేసిన కృషి ప్రోత్సాహకరంగా వుంది. 1972–73లో శ్రీ కాకుళం తూర్పు గోదావరి, కాకినాడ, కడప, చిత్తూరు, కరీంనగరం, నిజామాబాద్, మెదక్, సిద్దిపేట జిల్లాల్లో నెహ్రూయువక కేంద్రాల నిర్మాణ కార్యక్రమం పూర్తి అయింది. ఇవి పనిచేయడం ఆరంభించాయి. ఈ సంవత్సరంలో తెలంగాణా ప్రాంతంలో జరిగిన గణనీయమైన కృషి యేమంటే, వరంగల్లు జిల్లాలో పరిమితి స్థాయిలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో యువకులు పాల్గొనడానికి వీలుగా యూత్ కోర్ ప్రాజెక్టు ఒకటి అమలుపరచబడింది. ఈపథకం క్రింద ఉపాధికన్నాన కేంద్రాల నుంచి నిరుద్యోగులైన పట్టభద్రులు, మెట్రిక్యులేట్లను 150మందిని ఎంపిక చేయడం జరిగింది. వారికి ఒకనెల శిక్షణ ఇచ్చినతరువాత, సాంఘిక సంక్షేమ, కోళ్ళ పరిశ్రమ, పాడిపరిశ్రమ, వ్యవసాయం, పయోజన విద్యకు సంబంధించిన కార్యకలాపాలలో సహాయపడడానికి వారిని వివిధ పంచాయతి సమితులకు పంపడం జరిగింది.

ప్రోత్సాహకర ఫలితాలు

1973–74 సంవత్సరం, చాలా ప్రోత్సాహకరమైన సంవత్సరం. అటల పోటీలు సమిష్టి కృషిని, క్రమ శిక్షణను పెంపొందిస్తాయి. కనుక యువజన కార్యక్రమాలలో ఇవి సమున్నతస్థానం ఆక్రమిస్తాయి. కనుక స్టేట్ స్పోర్ట్స్ కౌన్సిల్, భారత ప్రభుత్వ సహాయంతో ఈ సంవత్సరం శ్రీకాకుళం, విశాఖపట్నం, సిద్దిపేట, చిత్తూరు, విజయవాడ, కాకినాడ, గిద్దలూరు ఖమ్మంలలో స్టేడియంల నిర్మాణాన్ని పూర్తిచేయడానికి యోచింపబడింది. గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమం విషయంలో ముఖ్యంగా యువకులైన పట్టణ ప్రాంతపు విద్యార్థివర్గం దృక్పథాన్ని మార్చే ఉద్దేశంతో ఉస్మానియా ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాష్ట్రప్రభుత్వం సన్నిహిత సహకారంతో కథువు నివారణలో యువకుల కార్యక్రమం క్రింద శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 4,000 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భారత ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని సూచించింది. 15 నుండి 25 రోజుల వరకు శిబిరాలు నిర్వహించబడాయి. ఈ శిబిరాలు విజయవంతంగా నిర్వహించబడడానికి ఉస్మానియా, ఆంధ్ర శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలుయెంతగానో తోడ్పడ్డాయి. వీటిల్లో పాల్గొన్న విద్యార్థులకుఇది చిరస్మరణీయమైన గొప్ప అనుభవం.

జిల్లా స్థాయిలో యువజన కార్యక్రమాలకు జిల్లా యువజన కేంద్రాలు బాలాకీలకమైనవి. ఇవి చిత్తూరు, ఖమ్మం, సిద్దిపేట, శ్రీకాకుళం, కాకినాడలలో పనిచేస్తున్నాయి వీటి కార్యకలాపాలు, పయోజనవిద్య, సామాజిక విద్య, ఆటలు, లలిత కళలు, విద్యార్థులకుసలహా, పాఠ్యపుస్తకాల బ్యాంకు మున్నగు వాటిపై కేంద్రీకృతమైవున్నాయి.

ఐదవ ప్రణాళిక పథకాలు

ఐదవ పంచవర్ష ప్రణాళికలో యువజన సర్వీసులశాఖ సుమారు 2కోట్ల రూపాయల ఖర్చుతో బృహత్తర పథకాలను రూపొందించింది. రాష్ట్రయువజన కేంద్రం, జిల్లా యువజన కేంద్రాలు, ప్రతిజిల్లాలో జిల్లా స్థాయిలైన కనీసం మూడు ఉప కేంద్రాలు ఏర్పాటు చేయడం, జిల్లాస్థాయి సిబ్బందిని పటిష్టం చేయడం ఈ అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది.

ఖాళీతలాంకోసం, వర్తమానతరంవారు హృదయ పూర్వకంగా, చిత్తశుద్ధితో త్యాగాలు చేయడానికి సంసిద్ధమైతే తప్ప, ఏదేశంకూడా ముందడుగు వేయలేదనేది వాస్తవమైన విషయం. నేటి యువతరం కోసం వృద్ధతరంవారు యెనలేని త్యాగాలు చేసినట్లుగానే, రాబోయేతరాలవారి శ్రేయస్సుకొరకునేటి యువతరంవారుకూడా త్యాగాలు చేయడంనకు సంసిద్ధులై వుండాలి. అప్పుడే యెన్నో త్యాగాలుచేసి నిలబెట్టిన దానిని సురక్షిత పరచడానికి వీలు వుంటుంది. రాబోయే సంవత్సరాలు మన యువతరంలో వారి సముజ్జ్వల భవిష్యత్తుపట్ల అవంచల విశ్వాసం కలిగిస్తాయని, మన ప్రాచీన భారతావనికి భవిష్యత్ రక్షకులుగా వారికి గల గురుతర బాధ్యతలను వారికి గుర్తుచేయగలవని ఆశిస్తున్నాను.

అడ్లూరుకోట త్రవ్వకాల్లో లభించిన కృష్ణ విగ్రహం

కామారెడ్డి, జూన్ 4

ఇక్కడికి రెండు మైళ్ల దూరంలోఉన్న అడ్లూరు గ్రామంలో ఇటీవల కోట లోపల త్రవ్వుతుండగా పురాతనమైన గోపాల కృష్ణ విగ్రహం బయల్పడింది. అడ్లూరు కాకతీయులకాలం నుంచి ప్రసిద్ధమయిన పరగణా కేంద్రంగా వున్నందువల్ల ఈ విగ్రహం ఆకాలానికి చెందినదై ఉండాలని కామారెడ్డి ప్రాచ్య విద్యాపరిశోధక కార్యదర్శి డాక్టర్ అమరేశం రాజేశ్వరశర్మ తెలుపుతున్నారు.

ఈ విగ్రహం సుమారు మూడడుగుల యెత్తుతో చాలా రమణీయంగా మలచబడి జీవకళ ఉట్టిపడుతూ భక్తులను తందోపతందాలుగా ఆకర్షిస్తున్నది. గడ్డపాణి దెబ్బతగిలినా చెక్కు చెదరకుండా వున్న కృష్ణ విగ్రహాన్ని గ్రామ ప్రజలు హనుమద్దేవాలయం దగ్గరికి చేర్చి పూజాదికాలకు ఏర్పాట్లు చేసినారు.

మురళీగానలోలుడై గోపుల మందల నాకర్షిస్తూన్నట్లుగా మలచబడిన కృష్ణ విగ్రహానికి కుడిప్రక్క కిందుగా గరుత్మంతుడూ, ఎడమప్రక్క ఆవులమందా వున్నాయి. ఆ పైన రెండు ప్రక్కల ఇద్దరు దాపర గ్రాహిణులయిన త్రిమూర్తులుమలచబడ్డాయి. ఆ పైన ఉభయ పార్శ్వాల్లో శంఖచక్రాలున్నాయి. ఆ మీద శిరోభాగంలో వర్తులాకారంగా దశావతారాలు మలచబడ్డాయి. కొటారు పెట్టినట్టున్న ముక్కుకు నాసాభరణం పెట్టడానికి పొలిచిన రంధ్రం, కర్ణభరణాలు, చూడ ముచ్చటగా వున్నాయి.

కృష్ణ విగ్రహం లభించిన పదేళ్లకిందటే దూరంలోనే పీఠశిల ఉన్నట్టు శ్రీ శర్మ తెలిపారు.

నాగర్ కర్నూల్ విశ్వహిందూ పరిషత్

నాగర్‌కర్నూల్, జూన్ 4

విశ్వహిందూ పరిషత్ నాగర్‌కర్నూలు శాఖకు ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగాఎన్నికయ్యారు.

అధ్యక్షుడు శ్రీ ఎమ్. చంద్రమౌళిగుప్త ఉపాధ్యక్షుడు శ్రీ బి. బుచ్చయ్య, కార్యదర్శి శ్రీ టి. బాల్‌రాజు, సహాయకార్యదర్శి: శ్రీ వేముల కృష్ణయ్య, కోశాధికారి: శ్రీ ఎమ్. భీమలింగయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి: శ్రీ కె. గోపాలకృష్ణ

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు పుంతరీకశర్మ, కపిలవాయి లింగమూర్తి, ఎమ్. వి. ఆర్. గోపాల్, సి. శ్రీనివాసచారి, కె. సూర్యనారాయణగుప్త, ఎ. నారాయణ శ్రీమతులు లలితమ్మ, ఎమ్. రామసుబ్బమ్మ.

ధరల సమస్యల పట్ల ప్రభుత్వ ఉదాసీనత

వినియోగదారుల రక్షణ సంఘం విమర్శ

హైదరాబాద్, జూన్ 4

వంటలు పుష్కలంగా పండిన ఈ యేడాదికూడా ధరలు విపరీతంగా పెరిగిపోతుంటే ప్రభుత్వం నిస్సహాయంగా ఊరుకొన్నదని వినియోగదారుల రక్షణ సంఘం విమర్శించింది.

ధరల్ని తగ్గించడాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ఆలోచిస్తున్నకూడాట్టు కనిపించటం లేదని సంఘం ఒక తీర్మానంలో పేర్కొన్నది.

మనరాష్ట్రంలో పరిస్థితి దేశంలోని ఇతర ప్రాంతాల కంటే మెరుగుగా ఉన్నదని అధికారులు చెబుతున్న వాదాన్ని సంఘం ఖండించింది. ఈ వాదంవల్ల ఎవరికీ ప్రయోజనం కలగదనీ, ధరల్ని తగ్గించలేక పోతే కనీసం ఇక పెరగకుండానైనా చర్యలు తీసుకోవాలనీ సంఘం విజ్ఞప్తి చేసింది.

ఇటీవల కొద్ది వారాలుగా కాయధాన్యాలు పప్పులు, వంటనూనెలు, సబ్బులు, మొదలైన వివిధ వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయనీ, పిల్లలపాలబిస్కట్లులాంటి వాటి ధరలు కూడా 25% నుండి 45% శాతం వరకు పెరిగి పోయాయనీ పేర్కొన్నారు.

సమావేశానికి సంఘం ఉపాధ్యక్షుడు, శాసన సభ్యుడు ఐన శ్రీ ఎన్. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. ప్రధానకార్యదర్శి శ్రీ కె. యస్. నారాయణ ప్రస్తుత ధరల పరిస్థితిని వివరించారు.

ఆహార పదార్థాలు, మందులు, తదితర అత్యవసర వస్తువుల కల్తీని తనిఖీ చేయడంకోసం ప్రత్యేకంగా ఒకశాఖను నియమించడానికి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంపట్ల సంఘం హర్షం ప్రకటించింది.

విద్యావిధానంలోమార్పు అవసరమని యువజన కార్యకర్తల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 4

ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్యావిధానాన్ని సంస్కరించ వలసిన అవసరం ఉందనీ, ప్రాథమిక, సెకండరీ స్థాయిఉపాధ్యాయులకుపునశ్చరణతరగతులు ఏర్పాటు చేయాలనీ నగరంలో జరిగిన యువజన కార్యకర్తల సమావేశం సూచించింది శ్రీ డి. ఎన్. చంద్రప్రకాశ్ అధ్యక్షత వహించారు.

విద్యార్థుల సంక్షేమానికిగాను తగిన చర్యలు తీసుకోవాలనీ పిల్లల ఆటపాటల విషయంలో తగిన శ్రద్ధ తీసుకోవాలనీ సమావేశం కోరింది.

శ్రీయుతులు బి. ప్రకాశరావు, ఎస్. సీతారామరావు, ఎస్. ఎస్. హుసేన్, యం అశోక్‌కుమార్, అశోక్, జె. కృపలానీ, గులామ్‌మహమ్మద్, పీటర్‌డిమ్మి, ప్రభృతులు ప్రసంగించారు.

కుమారిస్టెల్లా వందన సమర్పణచేశారు.

ఐర్లాండ్‌నుండి సేనల ఉపసంహరణకు బ్రిటన్ నిరాకరణ

లండన్, జూన్ 4 (రాయిటర్)

ఉత్తర ఐర్లాండ్‌లోని తమ 17వేల మంది సైనికులను ఉపసంహరించడానికి బ్రిటిష్ ప్రభుత్వం నిన్న నిరాకరించింది. ఈ చర్య రక్తపాతానికి దారితీయగలదని ప్రభుత్వం వాదిస్తున్నది.

బ్రిటన్ వైపు వొలగి కేథలిక్‌లు, ప్రొటెస్టెంటులు పోరాటం ద్వారా తేల్చుకొనివ్వాలనే వాదానికి అంగీకరించబోమని ఆయన అన్నారు.

బ్రిటిష్ సైన్యం లేకుండా అక్కడి ప్రభుత్వ యంత్రాంగం శాంతిభద్రతలను కాపాడగలదనీ, ఉభయపక్షాలకు సాయుధ దళాలున్నందున హత్యాకాండకు దారితీయగలదనీ ఆయన అన్నారు.

విప్లవ రచయితల విడుదలకై అభ్యర్థన

నిజామాబాద్, జూన్ 4

అరెస్టు చేసిన విప్లవ రచయితలు శ్రీయుతులు త్రిపురనేని మధుసూదనరావు, వరవరరావు, చెరబండరాజు, ఎమ్.టి. ఖాన్ ప్రభృతులను తక్షణం విడుదల చేయాలని నిజామాబాద్ "ప్రజాకళామండలి" ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ప్రభుత్వం ఇంతకు పూర్వం వీరిని ఆంతరంగిక భద్రతాచట్టంక్రింద మూడు సార్లు అరెస్టుచేసి విఫలమయి ఇప్పుడు కుట్రకేసు పేరుతో అరెస్టు చేసిందని ఈ సంస్థ ఆరోపించింది.

భావ ప్రకటనా స్వాతంత్ర్యాన్ని ప్రభుత్వం భంగపరుస్తుందనడానికి ఇది నిదర్శనమనికూడ ఈ సంస్థతన ప్రకటనలో పేర్కొన్నది.

కార్మికులకు సచ్చిదానంద స్వామి హితవు

హైదరాబాద్, జూన్ 4

"కార్మికులుబాగా కష్టపడి పనిచేయాలి. ఉత్పత్తిని పెంచాలి. ఈవిధంగా చేయడం వల్ల దేశసంపద పెరుగుతుంది. కర్మాగారాలను విస్తృత పరచవచ్చును. దీనివలన మరికొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుంది అని మైసూరుకు చెందిన శ్రీ గణపతి సచ్చిదానందస్వామి నేరేడ్మెట్ రామచంద్రాపురంలోని భారీ విద్యుత్ పరికరాల కార్మికుల నుద్దేశించి ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

చిన్నచిన్న సమస్యలకు సమ్మెలు, హర్తాళ్ళు చేయకూడదు. ఇటువంటి ఆటంకాలవలన ఉత్పత్తి తగ్గిపోతుంది. దీనివలన దేశానికి నష్టం కలుగుతుంది నా దగ్గరికి వచ్చే కార్మికులకు ఇదే సలహా ఇస్తున్నాను. మైసూరులోని జావా మోటారు సైకిళ్ళ కర్మాగారం కార్మికులు ఇదే లక్ష్యం పెట్టుకొని ఉత్పత్తిని పెంచి అభివృద్ధి సాధించగలుగుతున్నదని స్వామి అన్నారు.

కష్టించి పనిచేసే భగవంతుడుకూడా చాలా మెచ్చుకుంటాడు. దేవుని నామస్మరణ చేస్తే పుణ్యం లభిస్తుంది' అని మైసూరు ఇ. ఎల్. కార్మికులు ఇంకా నమ్మకం కలిగేటట్టు ఉత్పత్తిని పెంపొందించి, భగవంతుని కృపకు పాత్రులు కావాలని నేను మళ్లీ సారి ఆశీర్వదిస్తున్నాను" అని శ్రీ స్వామి తమ సందేశాన్ని ముగించారు.

కార్మికుల కాలనీలోని శ్రీ సచ్చిదానంద జ్ఞానబోధ సభవారు శ్రీ స్వామికి వేదఘోష పూర్ణకుంభంతో మన స్వాగతమిచ్చారు. జ్ఞానబోధ సభాధ్యక్షుడు శ్రీ జి. డి. రామకృష్ణయ్య, శ్రీ స్వామిని సభికులకు పరిచయం చేశారు.

శ్రీ స్వామి ఈ సందర్భంలో సభవారికి పూజా సమర్పణం వెండి గణపతి విగ్రహాన్ని సృష్టించి ఇచ్చారు.

శ్రీ స్వామి దైవనందిన తదితర కార్యక్రమాలతో రూపొందించిన చలనచిత్రాన్ని సభికులకు ప్రదర్శించి చూపారు.

జైరేకు ఇండియా సహాయంపై హామీ

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ)

జైరే రిపబ్లిక్ ఆర్థికాభివృద్ధికి ఇండియా సహాయం ఇవ్వజూపినది.

జైరే అవసరాలను పరిపూర్చేసి, ఏయే రంగాలలో సహాయం, సహకారం అందచేయడానికి అవకాశం ఉంటుందో అందచేయడానికై ప్రాజెక్టులు ఎక్స్‌పర్ట్ కార్పొరేషన్ సాంకేతిక నిపుణుల బృందాన్ని జైరే పంపడానికి వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. ఛటోపాధ్యాయ వాగ్దానం చేశారు.

జైరే రవాణా, కమ్యూనికేషన్ల మంత్రి మాన్లోంబా, శ్రీ ఛటోపాధ్యాయను కలుసుకున్నప్పుడు యీ వాగ్దానం చేశారు.

రైతుల సమస్యలపై నెలాఖరున సమావేశం

విజయవాడ, జూన్ 4 (పి.టి.ఐ)

రాష్ట్రంలోని రైతుల సమస్యలను గురించి చర్చించి తక్షణ నిర్ణయాలు గైకొనడానికై ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఈ నెలాఖరులోపు హైదరాబాదులో రాష్ట్ర శాసనసభ్యులు, జిల్లాకలెక్టర్లు, వివిధప్రభుత్వ శాఖల అధిపతుల సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నారు.

గుంటూరు జిల్లాలోని నర్సరావు పేటలో పాల ఉత్పత్తిదారుల సమ్మేళనంలో రోడ్లు బిల్డింగుల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు పై విషయం ప్రకటించారు.

రైతులు సుసంఘటితమై తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియపరచి వాటిని పరిష్కరించుకోవాలని ఆయన అన్నారు.

విజయవాడలోమోటారు వాహనాల తనిఖీ

విజయవాడ, జూన్ 4 (పిటిఐ)

అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీలో మోటారు వాహనాల చట్టంక్రింద 86 కేసులను నమోదు చేసారు. సంచార న్యాయస్థానంవారికి 2820 రూపాయలు జరిమానా విధించినది.

గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్
విశాఖపట్నం
వేలం కార్యక్రమము

GCC

గమి కరాయ - 50 టన్నులు

పై వస్తువులు 1974 జూన్ 12వ తేదీ ఉదయం 11.30 గంటలకు మార్కెటింగ్ ఆఫీస్ కార్యాలయము, గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్, స్ట్రీట్ నెం. 8, ఇంటి నెం. 3–6–607, హిమాయత్‌నగర్, హైదరాబాదు–500029, ఫోన్ నెం. 61365 లో బహిరంగ వేలంలో అమ్మబడును.

ఈ వేలం మేనేజింగ్ డైరెక్టర్ లేదా దీనికి సంబంధించి నియమింపబడిన ఏ అధికారిచేగాని నిర్వహింపబడును వరతులు మరియు నిబంధనలన్నియు ముందు ప్రకటించిన వేలపు పకటనలలోనివే.

ఇతర వివరాలకు, మేనేజింగ్ డైరెక్టర్, గిరిజన్ కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ విశాఖపట్నం–3, ఫోన్: నెం. 2863 లేదా 2864ను సంప్రదించండి.

పి వి రావు
మేనేజింగ్ డైరెక్టర్

టెండరును కోరుతూ ప్రకటన

దిగువ తెల్పిన పనులకు కేంద్ర పి. డబ్ల్యు. డి.లో ఆమోదింపబడిన అర్హులైన కంట్రాక్టర్లు మరియు రాష్ట్ర పి డబ్ల్యు. డి, ఎం. ఇ. ఎస్, మరియు రైల్వేలలో సరైన జాబితాలోని వారి నుండి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్, (పి. అండ్ టి.) ఇంటి నెం. 3–4–847, బర్కత్‌పురా, హైదరాబాదు–500027 (ఆం. ప్ర.) వారిచే 11–6–74వ తేదీ మధ్యాహ్నం 3–00 గంటలవరకు సీలుచేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి.

పని పేరు	టెండరు అంచనా పైకం	ధరావతు పైకం	టెండరు ఖరీదు (వాపసు ఇవ్వబడదు)	టెండరు పత్రాల అమ్మకపు తేదీ
1. షాదీనగర్‌లో కాక్సియల్ రిపీటర్ స్టేషన్ బిల్డింగ్‌ను నిర్మించుటకు ఎస్.హెచ్. లోపలి మరియు బాహ్య సర్వీసులతో సహా 2నం. టైపు II మరియు 2నం. టైపు III ఏర్పాటుచేయుట.	రు82,742/–	రు2.069–	రు 5/–మరియు 3 1/4% సేల్స్‌టాక్స్	

టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3–30 గంటలకు తెరవబడును. ధరావతు పైకాన్ని రిజర్వు బ్యాంక్‌చే గ్యారంటీ ఇవ్వబడిన ఏ షెడ్యూలు బ్యాంకులోనైనా డిమాండ్ డ్రాఫ్టుగానాని లేదా డిపాజిట్ ఎట్‌కాల్ రెసీట్‌గానాని చెల్లించి టెండరుతో జతపర్చి పంపాలి. నిబంధనలు మరియు టెండరు పారాలను ఈ కార్యాలయము నుండి సెట్టు ఒకటికి రు 5/–లు మరియు 3 1/4% సేల్స్‌టాక్స్‌తోసహా చెల్లించి ప్రస్తుత ఒరిజినల్ ఇన్‌కంటాక్స్ సర్టిఫికేట్ మరియు ఎస్‌లిస్టుమెంట్ ప్రూఫ్ చూపించి, 10–6–74వ తేదీ మధ్యాహ్నం 3–00 గంటలవరకు పనిచేయుకోజులలో పొందవచ్చును.

పై తెల్పినవిధంగా ధరావతు పైకమును డిపాజిట్‌చేయని కంట్రాక్టర్ల టెండరు తిరస్కరింపబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
సివిల్ డివిజన్ (పి. అండ్ టి) హైదరాబాదు–27

ఉతికిన ప్రతిసారి...
ప్రకాశవంతంగా, పరిశుభ్రంగా వుండేవి



USHA
యూనియన్ హోమ్ ప్రొడక్ట్స్
మెంగుళూరు-3

సక్రమంగా వాడితే వున్నంత ఎరువులతోనే అధికదిగుబడులు సాధ్యం!



ఎప్పుడూ చెందకండి!

ఎరువులు తక్కువగా వాడినంత మాత్రాన ఎక్కువ దిగుబడులు సాధ్యంకాదని నిరాశచెందకండి.

ప్రాంతానికి తగ్గ రకాలు ఎన్నుకొని, తగిన సాగుపద్ధతులు అవలంబించి నత్రజనుమైన పంట మార్పిడితో, ఎరువులు కాస్త కొరవైనా ఎక్కువ దిగుబడులు పొందగలవనడంలో అతిశయోక్తిలేదు.

ప్రయోగమంతటా వంతవించిన ముడిపదార్థాల కొరతవల్ల రోజు రోజుకు అన్నింటికీ సహా ఎరువుల ధరలు కూడా పెరుగుతూన్న ఈకాలంలో సమర్థవంతమైన ఎరువుల వాడకం మాత్రమే వ్యవసాయాన్ని లాభదాయకంగా చేయగలదు.

ఇది ఎలా సాధ్యం?

ఉన్న ఎరువులను సక్రమంగా వాడకపోతే వాటి ఫలితం 100కి 30 పాళ్లే. అవే ఎరువులను సమర్థవంతంగా వాడినపుడు వాటి ఫలితాన్ని 100కి 100 పాళ్ల వరకూ పెంచవచ్చు!

ఎట్లనగా,

1 సాగుచేసే పొలానికి అవసరమైన పోషక పదార్థాలను మాత్రం పైరుకు బట్టి నిర్ణయించండి, అందుకు భూసార పరీక్ష చేయించండి.

2 సేంద్రియపదార్థాలను వీలైనంత ఎక్కువగా వాడండి. వీటివల్ల రసాయనికి ఎరువుల ఫలితం పెరగడమే కాక నేలయొక్క భౌతిక అవరోధాలు కూడా దూరమవుతాయి.

3 అవసరాన్నిబట్టి సూక్ష్మ పోషక పదార్థాలను కూడా వాడండి.

4 సాగుకు అనువైన రూపుల్లోనే ఎరువులను వాడండి, కొన్ని రూపుల్లో "బిప్పమ్" వాడి అధిక దిగుబడి పొందండి.

5 సాగు నీటిని సక్రమంగా వాడండి. పంటలో నీరు నిలవకుండా ఎరువులు వేయండి.

6 అప్పు దిగుబడుల పైరు భూమిలోని సత్తువను ఎక్కువగా పీల్చుతాయి. మధ్య మధ్య ఈ పైరును మండిస్తే, మొక్కలు పంటలకు నత్రజని మోతాదు తగ్గించవచ్చు.

7 పేసిన ఎరువులను పైరుతో పోటీకి వచ్చే కలుపు మొక్కలను నిర్మూలించండి.

8 రసాయన ఎరువులతో మంచి ఫలితాన్ని యివ్వగల అధిక దిగుబడి రకాలను మాత్రమే ఎన్నుకోండి. ఈ రకాలు దేశవాళీ రకాలకన్నా మన్నంత ఎరువుకోసే ఎక్కువ దిగుబడిని యివ్వగలవు.

మన రాష్ట్రంలో సాగుబడి అయ్యే పంటలలో వరి ముఖ్యమైనది. పేసిన ఎరువులను సక్రమంగా సమర్థవంతంగా వినియోగించుకోగల అధిక దిగుబడి వరి రకాలను మాత్రమే సాగుచేయండి.

ఉన్న ఎరువుల ఒకేమోతు వాడకుండా దపాలవారీగా వాడి మంచి ఫలితాన్ని పొందండి.

నాట్లవరువెరువును కూడా తమ్ములో ఒక మోతు, మరొక నాలుగు వారము తరువాత మరొకమోతు వాడకం మంచిది. తమ్ములో వాడలేని పరిస్థితుల్లో పైరు పూడ్చిన మూడు నాలుగు వారములతో వేయండి.

నత్రజని ఎరువును తక్కువ మోతాదుల్లో ఎక్కువ దపాలలో విడుపొట్టదశ వరకు అవసరాన్ని బట్టి వాడండి.

ప్రతిసారి ఎరువు వేసేముందు నీళ్లు తీసి, ఎరువు వేసి, 24–36 గంటల తర్వాత నీళ్లు పెట్టడంవల్ల ఎరువు సద్వినియోగం.

మార్కెటింగ్ వివరాలకు మీ తగ్గరలోనున్న వ్యవసాయ విస్తరణాధికారిని కలుసుకోండి.

కోరమాండల్ వారి స్థానికపరిశోధన నిధులలో మీకు తగిన సలహాలిచ్చి కోర్చుకోడంకు సిద్ధంగా వుంటారు.

ఉచిత సలహాలకు ఈ క్రింది చిరునామాకు వ్రాయండి,

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, నరోజినీదేవి రోడ్, సికింద్రాబాద్

బేబీ ఫుడ్ సరఫరా తక్కువగా ఉన్నప్పుడు బాలఅమూల్ మీకు సహాయము చేస్తుంది.

సీసాతో పట్టడం

మూడవ నెలలో, ఆహారము తయారు చేయునపుడు, ఒక చెంచా బేబీ ఫుడ్‌కు బదులు, ఒక చెంచా త్వరగా జీర్ణమయే బాలఅమూల్‌ను కలపటం ప్రారంభించండి. సీసాతో ఇవ్వండి. నెమ్మదిగా పాళ్ళు ½ బేబీ ఫుడ్ ½ బాలఅమూల్ ఉండేటట్లు చేయండి.

చెంచాతో పట్టడం

బాలఅమూల్‌ను, కొంచెము పాలతోగాని లేదా నీటితోగాని కలిపి పేస్టులాగ చేయండి. ఉదయము సీసాతో పాలు పట్టే ముందర చెంచాతో తినిపించండి. ఆనందదాయకమైన రకాల కోసం, పండ్ల రసం, పప్పు, గుడ్లు మొ॥గు వా

హిందూమహాసముద్రంపై అగ్రరాజ్యాల సైనిక ప్రాబల్యానికి పాక్ సమర్థన

న్యూఢిల్లీ, జూన్ 4 (పి.టి.ఐ)

హిందూమహాసముద్ర ప్రాంతంలో అగ్రరాజ్యాల సైనిక బలాలు ఉండాలని పాకిస్తాన్ కోరుకున్నదే అయితే ఇతర అగ్రరాజ్యాల బలాలకు ప్రతిరేపుగా కాక ఈ ప్రాంతపు సైనిక బలాలకు ప్రతిరేపుగానే ఆ విధంగా వారిస్తామ్ రోపుతున్నది.

పాకిస్తాన్ ప్రభుత్వ అధికార ప్రకటనలో పైతెలిపాయాలు పేర్కొనబడినవి. ఈ పరిణామాన్ని పాకిస్తాన్ రేడియో ప్రసారం చేసినది.

హిందూమహాసముద్ర ప్రాంతం నుండి అగ్రరాజ్యాల బలాలు వైదొలగిపోతే సరిపోదు. ఈ సముద్రతీర దేశాల సైనిక నౌకా బలాలు కొంతమేరైనా సమస్థాయిలో ఉండేట్టు చూడడం అవసరమని పాక్ అధికార ప్రతినిధి వివరించారు.

హిందూమహాసముద్రాన్ని శాంతి మండలంగా పరిశీలించాలన్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానం అమలు జరపడానికి అవసరమైన తర్వాత గురించి ప్రస్తుతం పరిశీలిస్తున్న సమితి సంఘంలో భారతదేశం జరిపిన అణ్వస్త్ర పరీక్ష విషయం ప్రస్తావించనున్నది అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

ఈ మండల బలాబలాల స్థితిని మరింతగా క్రిందు మీదుచేసిన భారత అణ్వస్త్ర విషయం సమితి రాజకీయ దృష్టికి తీసుకు రాజకీయస్థాయిగా తమ ప్రతినిధిపక్షాన్ని ఆదేశించామని ఆయన తెలిపారు.

భారతదేశం జరిపిన అణ్వస్త్ర పరీక్ష వల్ల ఇరుగు పొరుగు దేశాలకేకాక హిందూమహాసముద్ర మండలంలోని దేశాలన్నిటికీ ముప్పువీర్పడిందని పాక్ అధికార ప్రతినిధి పేర్కొన్నారు.

"ఈ మండలంలోని ఒకేదేశక అణ్వస్త్ర బలంతో ఒత్తిడి చేసి బెదరించి లోబరుచుకోనే ప్రమాదం ఉన్నంత కాలం అగ్రరాజ్యాల సైనిక బలాలు ఈ ప్రాంతంలో లేకుండా చేయడం సాధ్య పడదు" అని ఆయన వాదించారు.

భారతదేశం తన అణుశక్తి పరిశోధనా సంస్థలూనూ, కార్యకలాపాలు ప్లుటోనియం నిల్వలు జరపనున్న అణుశక్తి పరిక్షలపై అంతర్జాతీయ పర్యవేక్షణను అంగీకరించిన పక్షంలో మాత్రమే అణ్వాయుధోత్పత్తి చేయబోమన్న భారతదేశ ప్రకటనను విశ్వసించడం సాధ్యపడుతుందని ఆయన అన్నారు.

జూదగృహంపై పోలీసు దాడి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జూన్ 4

ఆంగడి బజారులో ఎంతో కాలంగా అక్రమంగా నడుపబడుతున్న జూదగృహంపై పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ నారాయణరెడ్డి ఆకస్మిక దాడి జరిపి ఆరుగురు జూదరులను అరెస్టు చేసి, మ్యునిస్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరు పరుచగా, జూదరులకు పదిరూపాయల వంతున జరిమానా విధించబడింది.

నిజామాబాదు పట్టణ అనేక వార్డులలో జూద గృహాలు, మట్కా కలెక్షన్ సెంటరులు,అనుమతి లేని కల్లు సారాదుకాణాలు నిర్భయంగా కొనసాగుతున్నవి.

ఉడుతపిల్లను సాకుతున్న కోతి

తంజావూరు, జూన్ 4 (పి.టి.ఐ)

ఇక్కడ సూపరింటెండింగ్ ఇంజనీరు ఆఫీసులో ఫ్యూను పెంచుకుంటున్న ఒక ఆడ కోతి ఇప్పుడు తాను ఒక ఉడుత పిల్లను పెంచుకుంటున్నది. ఈ ఉడుత పిల్లను ఒడిలో పెట్టుకొని ఆడిస్తున్నది. తుజాన ఎత్తుకొని తిరుగుతున్నది. ఎవరైనా పండుఫలహారమిస్తే దాన్ని తాను నమిలి మిత్రగాటని ఉడుత పిల్లకు పెడుతున్నది.

చాలా మంది ప్రజలు వచ్చి ఈ విచిత్రాన్ని చూస్తున్నారు.

సహకార పద్ధతిలో క్యాంటీన్ల ఏర్పాటుకు ప్రభుత్వ ప్రోత్సాహం

(ఆంధ్రభూమి విలేకరి)

విశాఖపట్నం, జూన్ 4

అనాథలకూ, బలహీన ఉపాధి కల్పించడంకోసం సహకార పద్ధతిలో ఏర్పాటు చేసే క్యాంటీన్లను పోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.

సహకారమంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మొన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయం తెలియజేసారు.

బలహీనవర్గాలకోసం సహకార సంఘాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నదనీ, ఇందుకోసం కోటి రూపాయలను మంజూరు చేయించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన చెప్పారు.

షెడ్యూల్డ్ కులాలు, గిరిజనులను పర్మానుగు శాతం ఉద్యోగాలను ఇచ్చే పద్ధతిని గట్టిగా పాటించవలసిందని ఆయన సహకార సంస్థలను కోరారు.

వ్యవసాయ సంఘాలకు సంబంధించిన కమిటీ నివేదిక ప్రభుత్వానికి అందినదనీ అది ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ ఆయన అన్నారు.

పాకిస్తాన్‌ను బలహీన పరచడానికి యత్నాలు

ముస్లిం వర్గాల ఘర్షణపై భుట్టో వ్యాఖ్య

ఇస్లామాబాద్, జూన్ 4 రాయిటర్)

పంజాబ్‌లో రెండు ముస్లిం వర్గాలమధ్య ఇటీవల జరిగిన ఘర్షణ పాకిస్తాన్‌ను బలహీన పరచడానికి ఉద్దేశించిన పథకంలో భాగంగా కనిపిస్తున్నదని ప్రధాని జుల్ఫికర్ అలీ భుట్టో నిన్నరాత్రి నేషనల్ అసెంబ్లీ సమావేశంలో అన్నారు.

గట్టిగా చెప్పలేక పోయినప్పటికీ, ఈ అల్లర్ల వెనుక ఏదో దురుద్దేశం కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

నాలుగు రోజులపాటు జరిగిన అల్లర్లలో తొమ్మండుగురు మరణించారు. పలువురు గాయపడ్డారు. కనీసం 600మందిని అరెస్టు చేసారు. సనాతన ముస్లిం విద్యార్థులపై అహ్మదీయ ముస్లిం తెగ విద్యార్థులు గత బుధవారంనాడు దాడి చేసిన అనంతరం దాదాపు పన్నెండు కేంద్రాలలో సంఘర్షణలు వ్యాపించాయి.

ముస్లిం వర్గాల మధ్య ఘర్షణలపై జాతీయ అసెంబ్లీలో చర్చ జరగాలన్న ప్రతిపక్షాల సూచనను భుట్టో తీవ్రంగా వ్యతిరేకించారు. పరిస్థితిని మరింత రెచ్చగొట్టడానికే అటువంటి చర్చ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు.

పంజాబ్‌లో ప్రస్తుత పరిస్థితి ప్రశాంతంగానే ఉన్నట్టు లాహోర్ నుండి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

భూభాగాలను వదలుకోరాదని సిరియా పార్లమెంట్ తీర్మానం

దమాస్కస్, జూన్ 4 (రాయిటర్)

సిరియా తనహక్కులను కాని భూభాగాన్ని కాని వదలుకోదని సిరియా పార్లమెంట్ గత రాత్రి పునరుద్ఘాటించినది. సిరియా భూభాగాలనుండి ఇజ్రాయిల్ పూర్తిగా ఉపసంహరించుకోకపోతే తగు సమయంలో భారీ ఎత్తున యుద్ధం ప్రారంభం కాగలదనికూడా సిరియా పార్లమెంట్ హెచ్చరించినది.

సిరియా, ఇజ్రాయిల్ సేనల మధ్య పోరాట విరమణను గత శుక్రవారం సంతకాలు జరిగిన ఒప్పందం శాంతి ఒప్పందం శాంతి కాదని, సైనిక పోరాటానికి ఆర్థిక పునర్నిర్మాణ కార్యక్రమానికి సమాంతరంగా సాగే రాజకీయ పోరాటంలో ఒకతర్కమాత్రమేనని నిన్న జారీ చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

పాలస్తీనా ప్రజల హక్కుల పునరుద్ధరణ

కైరో. ఇజ్రాయిల్‌తో పోరాటం ఇంకా ముగియలేదనీ, పాలస్తీనా ప్రజల హక్కులను పునరుద్ధరించేవరకు యీ పోరాటం ముగియబోదని ఈజిప్టు నిన్న పాలస్తీనా ప్రజలకు హామీ ఇచ్చింది.

పాలస్తీనా విమోచన సేనాపతాకాన్ని గౌరవించడానికి ఏర్పాటైనసభలో ప్రసంగిస్తూ యుద్ధ వ్యవహారాల మంత్రి ఫీల్డు మార్షల్ అహ్మద్ ఇస్మాయిల్ అవిధంగా హామీ ఇచ్చారు. పాలస్తీనా విమోచనసంస్థ చైర్మన్ యాసర్ అరఫత్ ఇతర సభ్యులు కూడా యీ ఉత్సవసభకు హాజరైనారు.

సూయజ్ కాలువ పశ్చిమ తీరంలో ఈజిప్టు-ఇజ్రాయిల్ మధ్య జరిగిన పోరాటంలో పాలస్తీనా విమోచన సేన కూడా పాల్గొన్నది.

శాంతి న్యాయపాలనామార్గం, లేకరాజ్య విస్తరణ హింసాయుత పోరాటం ఈ రెండు పంథాలలో ఇజ్రాయిల్ ఏమార్గం అవలంబిస్తుందనే దానిపైనే ఆదేశ భవితవ్యం ఆధారపడిఉన్నదని ఈజిప్టు విదేశాంగ మంత్రి అన్నారు. ఇజ్రాయిల్ ప్రధాని ఇజాక్ రాబిన్ ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ, ఇజ్రాయిల్ తన వైఖరినిగూర్చి హేతుబద్ధంగా యోచించి నిర్ణయాలు గైకొనడానికి ఇది మంచి అవనని ఆయన అన్నారు.

ఇజ్రాయిల్ ప్రధాని ప్రకటన

ఇజ్రాయిల్ రక్షణకోసం సరిహద్దుల ఏర్పాటును పొరుగు అరబ్‌దేశాలతో ఒప్పందాలు కుదరగలవని ఇజ్రాయిల్ ప్రధాని రాబిన్ ఆశాభావం ప్రకటించారు.

కొత్తప్రభుత్వ విధానాలను పార్లమెంట్‌కు సమర్పిస్తూ, 1967 జూన్‌కు పూర్వం ఉన్న సరిహద్దుల పునఃపరిరక్షణానికి ఇజ్రాయిల్ అంగీకరించబోదని ఆయన అన్నారు.

సైగాన్ సమీప స్థావరంపై వియత్కాంగ్ రాకెట్ దాడి

సైగాన్, జూన్ 4 (ఎ.ఎఫ్.పి)

ఇక్కడికి ఉత్తరంగా 80 కిలో మీటర్ల దూరంలోని బియన్ హోవా సైనిక స్థావరంపై వియత్కాంగ్ బలాలు నిన్న 40 భారీ రాకెట్లను ప్రయోగించగా 51 మంది చనిపోయారు. మరి 82 మంది గాయపడ్డారు.

ఇటీవల శాంతి ఒప్పందం తర్వాత ఇంత భారీ ఎత్తున దాడి జరుగడానికిదే ప్రథమం.

సైగాన్‌ను ఆవరించి ఉన్న స్థావరాలపై వియత్కాంగ్ దాడులు ఉధృతమైనాయి.

ఈ రాకెట్లవల్ల ఆ స్థావరంలోని గిడ్డంగులలోని మరి పెక్కు రాకెట్లు పేలినవి.

మకావోలో ఎన్నికలు జరపడానికి పోర్చుగల్ సమ్మతి

మకావో, జూన్ 4 (ఎ.ఎఫ్.పి)

ఏడాదిలోగా స్వేచ్ఛాయుత ఎన్నికల ద్వారా ప్రజలు ఎన్నుకొనే ప్రభుత్వం మకావోలో ఏర్పాటు కావడానికి తాము అంగీకరించగలమని పోర్చుగల్ ప్రభుత్వ ప్రతినిధులు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రజలు ఫాసిజాన్ని కోరినా, కమ్యూనిజాన్ని కోరినా వారి నిర్ణయానికి సైన్యం కట్టుబడి ఉండగలదని ఇక్కడికి వచ్చిన ఇద్దరు సైన్యాధికారులు ప్రకటించారు.

మకావో సైనిక ప్రధానాధికారిని నిన్న బర్తరఫ్ చేశారు. మకావోలోని 500 మంది పోర్చుగీస్ సైనికులు తీవ్ర అసంతృప్తిని ప్రకటించిన దృష్ట్యా లిస్బన్ ప్రభుత్వం ఈ చర్య గైకొన్నది.

పోలీసు లాకప్ నుండి దొంగల పరారి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 4

స్థానిక నెం. 1 పోలీసు స్టేషన్ 'లాకప్' నుండి గత సోమవారం రాత్రి దర్యాప్తులో వుండిన అయిదుగురు దొంగలు కిటికీ నుండి దూకి పారిపోయారు. వీరి ఆచూకీ కొరకు పోలీసులు గాలిస్తున్నారు. ఆ రాత్రి డ్యూటీపై వుండిన పోలీసు సెంట్రీని సస్పెండు చేసినట్టు తెలిసింది.

నిక్సన్ వాదానికి కోర్టు నిరాకరణ

వాషింగ్టన్, జూన్ 4 (యు.పి.ఐ)

డేనియల్‌విల్స్ డాక్టర్ కార్యాలయంలోకి వైట్‌హౌస్ ప్రైవేట్ గూఢచారుల అక్రమ ప్రవేశం నేరంపై ప్రభుత్వాధికారులపై జరుగుతున్న విచారణ నిమిత్తం సాక్ష్యాధారాలలో వేటిని కోర్టుకు అందజేయాలనే విషయం నిర్ణయాధికారం తనకే ఉన్నదనే నిక్సన్ వాదాన్ని అమెరికన్ డిస్ట్రాక్ట్ కోర్టు న్యాయమూర్తి గెర్హార్డు గెసెల్ నిరాకరించారు.

దూద్‌బావులీలో ఉచిత హిందీ తరగతులు

హైదరాబాద్, జూన్ 4

నగరంలో దూద్‌బావులీలోని సుజ్ఞాన మందిరంలో ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు ఉచితంగా హిందీ బోధిస్తారు.

ఆఖరి వేలం

అఫ్‌జల్‌గంజ్, పోలీస్‌స్టేషన్ ఎదుట బి. వీరభద్రయ్య, హార్డ్‌వేర్ మర్చంట్‌కు చెందిన ఒక ప్యాకింగుల్ స్టోరేజ్ నెం:15 5.32, మరి 1974 జూన్ 8వ తేదీ శనివారం ఉదయం 10.00 గంటలకు బహిరంగంగా వేలం వేయబడును. నెలకు రు 95/-లు ఆదాయం కలిస్తుంది.

సిండికేట్ కార్పొరేషన్
కరాచీబేకరీసందు,
మొజంజాహిమార్కెట్, హైదరాబాద్

(Khan & Sons)

హాయిని పొందండి!

ప్రత్యేకమగు మా అద్భుతరకాల చీరెల నుండి మీకిష్టమైనవానిని ఎన్నుకోండి;

ఇంకా తరచుగానూ, ప్రతినిత్యము ధరించుటకు, వివాహాలకు

సూటింగులు మరియు షర్టింగులు

మడూరి అండ్ మొలుగు
(గద్వాల దుకాణము)
జనరల్ బజార్ - సికిందరాబాద్, ఫోన్: 72396.

(A.A.)

అనేక అభిరుచులతో కూడిన టీ

ఒక కప్పు లిప్టన్ హిమాలయన్ గోల్డన్‌డస్ట్ టీ లో లభించును



పేరుపేరు ఉచులుగలవారికికూడా దుంచేది; సువాసన మరియు చిక్కదనము కలిపివ్వేది లిప్టన్ హిమాలయన్ గోల్డన్ డస్ట్ టీ.

LHGC-13 TEL

మీ ఖర్చుకు 30% ఎక్కువ లాభం!

A TATA DEAL

అధిక ధర గల డిటర్జెంట్ పౌడర్లకు బదులుగా టాటాస్ తేజ్ వాడండి. ప్రతిసారీ ఆదా చేసుకోండి.

ఎరిదుకనగా టాటాస్ తేజ్ కాంపాక్ట్ పౌడర్ ధరమ పెంచే మలినాలు వస్తువులను తీసివేశాం. కనుక అధిక ధర అక్కర్లేదు పాస్ఫేట్స్ లేవు— కాబట్టి బాతావరణం కలుషితమయ్యే వల్ల పర్యావరణం లేదు.

ఇంకా టాటాస్ తేజ్ మీ బట్టలన్నింటిని అతి తెల్లగాను కాంతివంతంగాను తయారుచేయగలదు. అలా బట్టలు నీళ్లలో ఉన్నప్పుడు పెద్ద బుడగలు మాత్రమే రావు.

భారతదేశపు మొట్టమొదటి కాంపాక్ట్ డిటర్జెంట్ పౌడర్ మీ కష్టార్జితపు సొమ్మును ఆదా చేస్తుంది.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు ఒక పరిశమను నెలకొల్పుటకు గాను, మెస్సర్స్ ఎం. వెంకటరత్నం, తండ్రి పేరు కాంతయ్య 10/సి, జిరా, సికింద్రాబాదు మరియు (2) శ్రీమతి బి. రాజేశ్వరీదేవి, భర్త పేరు బి. పి. రాజు, మారేడ్‌పల్లి, సికింద్రాబాదు, లతో సంగారెడ్డి తాలూకాలో బండగూడా గ్రామంలో సర్వే నెం. 12-ఏ నుండి ఇలో తొమ్మిది ఎకరాల, 17 కుంటలను కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొనినారు.

పై ఆస్తిపై ఏ వ్యక్తికైనా లియిములు లేదా హక్కులు లేదా ఆసక్తి వున్నచో తమ ఆక్షేపణలను ఒక వారంలోగా దిగువ సంతకం చేసిన వారికి అందజేయాలి. లేనిచో అవాదేపీలు మామూలుగా కొనసాగింపబడును.

జి. వేదాంతరావు. అడ్వొకేటు
4-3-410, బ్యాంక్ స్ట్రీట్,
హైదరాబాదు-500001.
ఫోన్: 47255

తేదీ [illegible]74

టి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు ప్రకటన

దిగువ తెల్పిన పనులకు పి. డబ్ల్యు. డిలో రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు ప్రముఖ కంపెనీల నుండి దిగువ సంతకం చేసినవారిచే సీలు చేయబడిన టెండర్లు ఆహ్వానింపబడుతున్నవి.

పని పేరు	అంచనా విలువ	ఆన్‌లైన్ పనితీరులో ధరావతు శాతం %	టెండరు ఫారం విలువ	కాంట్రాక్టు అయ్యేటప్పుడు ధరావతు
	రు	రు		రు
ఖన్‌బాద్ డైవ్ క్వార్టర్లు 20 నం.				
హాల్ షెడ్ పికెనెం1 ఇన్‌క్లయిన్‌లో 1 నెం.				
పీడర్ క్యాంటీన్ పికె నెం. 1 ఇన్‌క్లయిన్‌లో 1 నెం.				
ల్యాంప్ కేబిన్ ఇన్‌క్లయిన్‌లో 1 నెం.				
సబ్-స్టేషన్ ఇన్‌క్లయిన్‌లో 1 నెం.				
విల్టెర్బెడ్ మరియు సెట్టింగ్ ట్యాంక్ మరియుపంపుహౌస్ 1 నెం.	1,73,000	3,460	20	కాంట్రాక్టు ఇచ్చినతేదీ నుండిఆరు నెలలు
మణుగురు: నిర్మాణము బొగ్గుగనులు				

1. టెండర్లు 21-6-1974వ తేదీ వరకు స్వీకరింపబడును.

2. టెండర్లు కొత్తగూడెంలో 24-6-1974వ తేదీ మధ్యాహ్నం 12-00 గంటలకు తెరువబడును.

3. టెండరు ఫారాలను, సూపరింటెండింగ్ ఇంజనీర్ (సివిల్) ది సింగరేణి కంపెనీ లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్ పోస్టు కార్యాలయము నుండి 20-6-74వ తేదీవరకు పనిచేయు ఏ రోజైనా కార్యాలయపు వేళల్లో ఉదయం 10-00 నుండి 5-00 గంటల వరకు ఎకౌంట్స్ ఆఫీసర్ నెం. III కు టెండరు ఫారాల ఖరీదును చెల్లించి,సదరు రసీదును చూపించి పొందవచ్చును.

4. ధరావతు పైకాన్ని ఎకౌంట్స్ ఆఫీసర్ నెం. III కొత్తగూడెం కాలరీస్ కార్యాలయంలో రొక్కంగానైనా లేదా ప్రభుత్వ సెక్యూరిటీలుగానైనా (సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ పేరిట సక్రమంగా ఎండార్స్ చేస్తూ డిపాజిట్ చేయాలి. సదరు ధరావతు పైకం రసీదు లేదా సెక్యూరిటీలను టెండరు వెంట జతపర్చి, దానికై విడిగా టెండరును కలిపివున్న సీలు కవరుపై పేర్కొనాలి. లేనిచో టెండరు చెల్లదు. ధరావతు పైకానికిగాను టెండింగ్‌లో వున్న బిల్లులతోసరిచేయమని వచ్చే అభ్యర్థనలు పరిశీలింపబడవు.

5. కాంట్రాక్టు సామాన్య నిబంధనలలోని క్లాజ్ నెం. 24 మరియు పేర్కొన్నట్టి గనుల ఏరియా మరియు డెవలప్‌మెంట్ ఏరియాలకు వర్తించే కనీస జీతాల చట్టం ప్రకారం మార్పు చేయబడిన రేట్లుగల ఎపెండెక్స్ 'ఎ'ను కంట్రాక్టర్ల దృష్టికి తెస్తున్నాం (కంట్రాక్టర్లు పేర్కొన్నట్టి రేట్లు రెండు ప్రాంతాలకు తగని పక్షంలో బారు డెవలప్‌మెంట్ ఏరియాలలో గల పని విలువకు రేట్లు మరియు పనిని నిర్వహించుటకు ఎంత అదనపు శాతం అవుతుందో మరియు గనుల ప్రాంతంలో పని ఎప్పుడు పూర్తవుతుందో తెలియజేయాలి.)

6. ఎట్టికార్యం చూపకుండా ఏ టెండరునైనా పూర్తిగా లేదా పాక్షికంగా అంగీకరించుటకు లేదా ఏ టెండరూ లేదా అన్ని టెండర్లను తిరస్కరించుటకు దిగువ సంతకం చేసిన వారికి హక్కు గలదు.

7. కంట్రాక్టు, టెండరు షెడ్యూలుతో జతపర్చిన రిజిస్ట్రేషన్ ఫారాన్ని సక్రమంగా పూర్తి చేసి సీలుపై పేర్కొన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌తో రిజిస్టరు చేసుకోవాలి. మరియు ఫారాన్ని టెండరుతో జతపర్చి పంపాలి.

జనరల్ మేనేజరు

కొత్తగూడెం కాలరీస్
తేది 21-6-74

ఆకాశవాణి

గురువారం 6-6-1974

హైదరాబాద్-ఎ

ప్రసారము 1

ఉ॥ 6-00 వందేమాతరం 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సూక్తిముక్తావళి 6-45 పొలం పనులు 6-55 వాద్యగోష్ఠి 7-15 సంస్కృత పరిచయం 7-30 లలిత సంగీతం 7-40 ప్రాంతీయ వార్తలు 7-45 సి. ఇందిరా మణి 8-20 ఎస్. రామనాథన్: నాదస్వరం 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 12.05 సి. ఇందిరామణి 12-20 హిందీ పాఠము 12-40 కార్మికుల కార్యక్రమము 1-10 చిత్రసీమ 1-25 పాడిపంట 1-30 గ్రామలక్ష్మి (విజయవాడ నుండి రిలే) 1-59 వాతావరణ సూచన 2-10 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 సి. ఇందిరామణి 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) 6-25 సానిక ప్రకటనలు 6-30 గ్రామసీమలు 6-55 మాటా మంతి 7-15 ఇట్లా వాకిలి 7-40 సేద్యసమాచారం 7-45 చిత్రసీమ 8-00 పుస్తక పరిచయం 8-15 లలిత సంగీతం ఎమ్. చిత్తరంజన్ 8-30 నిరుద్యోగసమస్యను - కుటుంబ నియంత్రణ పరిష్కరిందగలదా? చర్చ 8-45 జానపద గేయాలు 9-30 అఖిల భారత జానపద, లలిత సంగీతం మధ్యప్రదేశ్) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళధ్వని 6-40 ఈశ్వరఅల్లా తేరేనాం యువవాణి 7-02కార్యక్రమావళి 7-05 లలిత సంగీతం 7-20 ప్రసంగం (ఉర్దూ) 7-30 ఫిల్మిగానే 7-50 యూనివర్సిటీ కెల్బాలేలియె 8-10 చిత్రసీమ 8-20 పాశ్చాత్యసంగీతం 9-00 గులాంముస్తఫా ఖాన్ 9-30 ప్రసార సమాప్తి.

ప్రసారము 2

మ॥ 1-45 వాద్య సంగీతం 2-00 ఫిల్మిగానే 2-20 ఫిల్మిగానే 2-30 రాగ వైవిధ్య 2.50 సుగం సంగీత్ 3-02 ప్రసార సమాప్తి.

ప్రసారము 3

సా॥ 5-30 యువవాణి కర్ణాటక సంగీతం 5-45 చిత్రసీమ 6-10 వివిధ కార్యక్రమాలు 6.40 ఆప్ కీ పసంద్ 7-02కార్యక్రమావళి 7-05 హిందూస్తానీ సంగీతం 7-20 పల్లెపట్టు 7.50 వార్తా లహరి 8-02 కార్యక్రమావళి 8-05 భజనలు 8-15 రేడియో వార్తా ప్రసారం 8-25 వాద్య వైవిధ్య 8-35 సుగం సంగీత్ 9-00 గులాం ముస్తఫా ఖాన్ 9-30 నైరంగ్ (ఉర్దూలో కార్యక్రమం) 10-30 ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor and Publisher K. R. Nandagopal L.M.E.E. Editor: Gopi Sastry.